నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
RNI - TELTEL/2023/87644

**నీలగిరి నిత్యపద్యం**

**ఆటవెలది**

విత్తు వలెను నుండు చిత్తమ్ముసైతము
నాటినట్లు పెరుగు మేటిగాను
మంచి భావనమ్ము పెంచును మనకును
విలువనిచ్చి నిలుపు విశ్వమందు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్)
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక 9 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | బుధవారం | జూలై 08, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00

# ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యం

**రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ దిశగా అడుగులు**
**పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్**
**సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు చేరేందుకు ఉపయుక్తం**
**కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆన్‌లైన్‌లోనే జీతాలు**
**ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**




**హైదరాబాద్,జూలై7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పరిపాలనలో మరింత పారదర్శకతకు డిజిటల్ గవర్నెన్స్ దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని ఆదేశించారు. మంగళవారం ఎంసీఆర్ హెఆర్డీలోని బోధి పెవిలియన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రా యపడ్డారు.

మిగతాది 2లో...



# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

**182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం**
**సింగరేణికి రూ.75 వేల కోట్ల ఆదాయం -కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**

**న్యూఢిల్లీ,జూలై7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తాడిచర్ల-2 బొగ్గు గనుల్ని సింగరేణికి ఇవ్వడానికి ప్రధాని మోదీ అంగీకరించినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ బొగ్గు గనులకు సంబంధించి ఈ రోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు. తాడిచర్ల-2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 40-50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయొచ్చున్నారు. 'ఇతర రాష్ట్రాల్లో సింగరేణి సంస్థ బొగ్గు వేలంలో పాల్గొనేలా చేస్తున్నాం. నైని కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇవి దాదాపు 30-35 ఏళ్లు సరిపోతాయి. నైని కోల్ బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం సింగరేణికి అవకాశం కల్పించాం. బొగ్గు ఉత్పత్తితో సింగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉంది. తాడిచర్ల -2 బొగ్గుగనులను సింగరేణికి ఇవ్వాలని గతంలో చాలా మంది సీఎంలు లేఖలు రాసినా ప్రయోజనం

మిగతాది 2లో...




# గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

**2008 వరుస బాంబు పేలుళ్ల కేసులో 38మందికి ఉరి**
**మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధింపు**
**ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు**

**అహ్మదాబాద్,జూలై7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు 2022లో విధించిన శిక్షలను సమర్థిస్తూ 38 మంది దోషులకు ఉరిశిక్షను, మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు మంగళవారం ఖరారు చేసింది.

మిగతా 2లో...



# ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరంలకు మహర్దశ

**రూ.338 కోట్లతో నాలుగు లేన్ల ఆధునిక రహదారులు**
**నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**రంగారెడ్డి,జూలై7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రూ.338 కోట్ల వ్యయంతో ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరం నియోజకవర్గాల్లో హైబ్రిడ్ అన్యుటీ మోడల్ విధానంలో చేపట్టనున్న ఆధునిక నాలుగు లేన్ల రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి

మిగతాది 2లో...





# పార్టీ పేరుమార్పుపై న్యాయ పోరాటం

**ఈసి నోటీసులపై ఢిల్లీ హైకోర్టులో కవిత పిటిషన్**

న్యూఢిల్లీ,జూలై7 : పార్టీ పేరు మార్చుకోవాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసులపై కల్వకుంట్ల కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ ఖరారుపై కల్వకుంట్ల కవిత దిల్లీ హైకోర్టులో న్యాయ పోరాటానికి దిగారు.

మిగతాది 2లో...

# ఈ25 పెట్రోల్ తెచ్చే ప్రతిపాదన లేదు

**ఈ25 పెట్రోల్ పై కేంద్రం కీలక ప్రకటన**
**ఈ25 పెట్రోల్ పై వస్తున్న వదంతులను నమ్మవద్దని ప్రజలకు సూచన**
**వాహనాలపై ఈ25 అనుకూలతపై ఇంకా పరీక్షలు జరుగుతున్నాయని వెల్లడి**
**ఈ20 పెట్రోల్ పై మైలేజ్, ఇంజిన్ పనితీరుపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనలు**
**దశలవారీగా, ఆచితూచి మాత్రమే ముందుకు వెళ్తామని ప్రభుత్వ హామీ**

**న్యూఢిల్లీ (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేశవ్యాప్తంగా 25 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ25)ను త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అటువంటి ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం తమ పరిశీలనలో లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ వదంతుల నేపథ్యంలో వాహనదారుల్లో నెలకొన్న ఆందోళనలను నివృత్తి చేసే

మిగతాది 2లో...




# పాతబస్తీలో ఓటర్ల నమోదుపై బీజేపీ అభ్యంతరం

**ఇంటింటి సర్వే జరపకుండా మజ్లిస్ శిబిరాల్లో ఫారాల పంపిణీ జరుగుతోందని ఆరోపణ**
**బీఎల్ఓలు నిబంధనలు పాటించడం లేదని ఈసీకి ఫిర్యాదు**
**తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన బీజేపీ నేతలు**



2లో.

# భూములు ఇచ్చిన రైతులకు 40వేల కౌలు

**పదేళ్లపాటు అమలు చేయాలని నిర్ణయం**
**జనవరి 6లోగా రుణం తీసుకున్న వారికి రుణమాఫీ అమలు**
**ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించని వారిపై భూసేకరణ కత్తి**
**ఇనాం భూముల కోసం దేవాదాయశాఖకు రూ.159 కోట్లు చెల్లింపు**
**చంద్రబాబు అధ్యక్షతన 63వ సీఆర్డీఏ సమావేశం లో కీలక నిర్ణయాలు**



**అమరావతి,జూలై7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సీఆర్డీఏ సమావేశంలో ఏపీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 2024 జూన్ నుంచి భూములిచ్చిన వారికి రూ.40వేలు కౌలు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. భూము లు ఇచ్చినప్పటి నుంచి 10ఏళ్లపాటు ఇది అమలు కానుంది. గ్రామకంఠాల్లో భూమి కోల్పోతున్న వారికి ఏటా రూ.10 వేలు ఇచ్చేందుకు అనుమతిని ఇచ్చింది. కొత్తగా పూలింగ్ జరిగే గ్రామాల రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయిం చింది. ఈ ఏడాది జనవరి 6లోగా రుణం తీసుకున్న వారికి ఈ మాఫీ అమలవుతు ంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన 63వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశ ంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్,

మిగతాది 2లో...



# భోగాపురం సిద్ధం..

**విమానాశ్రయం త్వరలో ప్రారంభం**
**భోగాపురం విమానాశ్రయాన్ని సందర్శించిన రామ్మోహన్ నాయుడు**
**అన్ని పనులు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి**
**మోదీ సమయం ఖరారు చేస్తే ప్రారంభోత్సవం ఉంటుందని వెల్లడి**

**ఉత్తరాంధ్ర (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉత్తరాంధ్రలో కొత్త అభివృద్ధి చరిత్రకు నాంది పలుకుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తి స్థాయికి చేరుకుంది. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విమానాశ్రయాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే

మిగతాది 2లో...

# భోగాపురం సిద్ధం..

(మొదటి పేజీ తరువాయి)

జీఎంఆర్ సంస్థ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసిందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఇప్పటికే ఎయిరోడ్రోమ్ లైసెన్స్ వచ్చేసిందని వెల్లడించారు. ప్రధాని మోదీ సమయం ఖరారు చేస్తే వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. 78 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైన టెర్మినల్ భవనం సంవత్సరానికి ఏకంగా నాలుగు కోట్ల మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యం కలిగి ఉంటుందని చెప్పారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, కళలు ఉట్టిపడేలా డిజైన్ చేయడంతో ఇది దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. ప్రారంభం అయిన వారం లోపు విశాఖ విమానాశ్రయ కార్యకలాపాలను భోగాపురానికి మార్చి పూర్తి స్థాయిలో సేవలు ప్రారంభిస్తామని తెలిపారు.

# ఈ25 పెట్రోల్ తెచ్చే ప్రతిపాదన లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నం చేసింది. ఈ25 ఇంధనాన్ని తక్షణమే అందుబాటులోకి తీసుకువస్తున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదని కేంద్రం ఉద్ఘాటించింది. వివిధ వాహన మోడళ్లపై ఈ25 మిశ్రమం యొక్క అనుకూలతపై ప్రస్తుతం పరీక్షలు కొనసాగుతున్నాయని, పూర్తిస్థాయి నివేదికలు అందిన తర్వాతే దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఈ20 (20 శాతం ఇథనాల్) పెట్రోల్ సురక్షితమైనదని, అది సమర్థవంతంగా పనిచేస్తోందని వారు తెలిపారు.

ముడి చమురు దిగుమతులు తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ, మరియు చెరకు రైతులను ఆదుకోవడం వంటి లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే నిర్ణీత గడువు కంటే ముందే భారత్ ఈ20 లక్ష్యాన్ని చేరుకుంది. అయితే, ఈ20 పెట్రోల్ వాడకం వల్ల మైలేజీ తగ్గడం, పాత వాహనాల ఇంజిన్ల పనితీరు దెబ్బతినడం వంటి ఆందోళనలు సామాజిక మాధ్యమాల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ25 వస్తుందనే వార్తలు వాహనదారుల్లో మరింత ఆందోళన రేకెత్తించాయి. ఇటీవల ప్రభుత్వం ఈ22 నుంచి ఈ30 వరకు ఇథనాల్ మిశ్రమాలపై ఎక్సైజ్ సుంకం మినహాయింపు ఇవ్వడంతో ఈ25 త్వరలోనే వస్తుందనే ఊహాగానాలు పెరిగాయి. అయితే, ఈ20 తర్వాత ఏ నిర్ణయం తీసుకున్నా అది దశలవారీగా ఉంటుందని, వాహన తయారీ సంస్థల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ఉంటుందని ఓ ఉన్నతాధికారి వెల్లడించారు. ధృవీకరించని సమాచారాన్ని నమ్మి ఆందోళన చెందవద్దని కేంద్రం ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# పాతబస్తీలో ఓటర్ల నమోదుపై బీజేపీ అభ్యంతరం

హైదరాబాద్ పాతబస్తీలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని బీజేపీ ఆరోపించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డిని కలిసిన ఆ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరగడం లేదని, దానికి బదులుగా మజ్లిస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన శిబిరాల ద్వారానే ఓటరు నమోదు ఫారాలను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కేవలం ఫారాల పంపిణీకే పరిమితం కాకుండా, పూర్తి చేసిన దరఖాస్తులను అప్‌లోడ్ చేసేందుకు వినియోగించే ఎన్నికల సంఘం అధికారిక యాప్‌ను సైతం మజ్లిస్ నేతలకే అప్పగిస్తున్నారని బీజేపీ తన ఫిర్యాదులో పేర్కొంది. పాతబస్తీతో పాటు జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, వరంగల్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో చాలామంది ఓటర్లకు కనీసం దరఖాస్తు ఫారాలు కూడా అందలేదని వివరించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ సందర్భంగా పలు అంశాలను సీఈఓ దృష్టికి తీసుకెళ్లింది. హైదరాబాద్‌లో కేవలం ఆంగ్ల భాషలో, జిల్లాల్లో తెలుగులో ఫారాలను పంపిణీ చేయడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడిన ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఇంటింటి సర్వేను తప్పనిసరి చేయాలని, ఓటర్లు అందుబాటులో లేని పక్షంలో బీఎల్ఓలు కనీసం మూడుసార్లు వారి ఇళ్లను సందర్శించేలా ఆదేశాలు జారీ చేయాలని బీజేపీ విజ్ఞప్తి చేసింది. ఓటర్ల జాబితా సవరణ కోసం జూన్ 25న ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ జూలై 24 వరకు కొనసాగనుంది. జూలై 31న ముసాయిదా జాబితాను, అక్టోబర్ 1న తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రచురించనుంది.

# పార్టీ పేరుమార్పుపై న్యాయ పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రక్షణ సమితి పేరు తన పార్టీకి కేటాయించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తమ పార్టీ పేరును ఖరారు చేయడానికి ఎన్నికల సంఘం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ జూన్ 23న లేఖ పంపిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమకు ప్రత్యామ్నాయమైన పార్టీ పేర్లు చెప్పాలి తప్ప.. టీఆర్ఎస్ వచ్చే విధంగా ఎలాంటి పేరు ఉండొద్దని ఈసీ తెలిపిందని కోర్టు దృష్టికి తెచ్చారు. తెలంగాణ రక్షణ సేన పేరు టీఆర్ఎస్‌కు అర్థం వచ్చేలా ఉందని, ఈసీ నోటీసుకు సరైన రీతిలో సమాధానం చెప్పాలని దిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. అయితే ఈసీకి సమాధానాలు చెప్పాకే కోర్టుకు రావాలని కవితకు సూచించింది. పిటిషన్ విచారణకు చేపట్టడమంటే ఈసీ విధుల్లో జోక్యం చేసుకోవడమేనని న్యాయస్థానం అభిప్రాయపడింది.

# గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో దాఖలైన అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది 2008, జులై 26న అహ్మదాబాద్‌లో కేవలం 70 నిమిషాల వ్యవధిలో 21 చోట్ల బాంబు దాడులతో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 56 మంది మరణించగా, 246 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 78 మందిపై విచారణ జరగగా, 2022లో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి, 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఉరిశిక్ష అమలుకు హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షల నిర్ధారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అల్పేష్ కొగ్జె, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన గుజరాత్ హైకోర్టు ధర్మాసనం గత రెండున్నరేళ్లుగా దాదాపు 248 సార్లు అప్పీళ్లపై విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించింది. . 38 మందికి మరణశిక్ష, 11 మందికి జీవితఖైదు విధిస్తూ 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమర్థించింది. కిందికోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. ఈ పేలుళ్లలో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడినవారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. మార్చి 31, 2027లోగా పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని పేర్కొంది. నిషేధిత ఇండియన్ ముజాహిదీన్ , సిమి ఉగ్రవాద సంస్థల కుట్రను ప్రాసిక్యూషన్ నిరూపించగలిగింది. దేశద్రోహం, హత్య నేరాలతో పాటు కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం 'ఉపా' కింద దోషులుగా న్యాయస్థానం తేల్చింది. కాగా, దేశ చరిత్రలోనే ఒకే కేసులో ఇంతపెద్ద సంఖ్యలో 38 మందికి ఉరిశిక్షలు ఖరారు కావడం ఇదే ప్రథమం. 2008 జులై 26న అహ్మదాబాద్‌లో 21 చోట్ల జరిగిన వరుస పేలుళ్లలో 56 మంది ప్రాణాలు కోల్పోయారు. 246 మంది గాయపడ్డారు. నగరవ్యాప్తంగా ఆసుపత్రులు సహా పలుచోట్ల పేలుళ్లు జరగ్గా రెండ్రోజుల తర్వాత సూరత్ లోనూ బాంబులు గుర్తించారు. ఇక పేలుళ్ల శబ్దాలకు సమీపంలో ఉన్నవారు కొంతకాలం వినికిడి శక్తి కోల్పోయారు. దర్యాప్తులో భాగంగా అహ్మదాబాద్ నగర నేరవిభాగం 100 మందిని నిందితులుగా పేర్కొంది. 78 మందిపై విచారణ చేపట్టింది. 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో 49 మందిని దోషులుగా నిర్ధరించింది. 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. అప్రూవర్‌గా మారిన ఒక నిందితుడికి క్షమాభిక్ష ప్రసాదించింది. తొలుత ఇచ్చిన వాంగ్మూలాలు ఉపసంహరించుకున్న మరో నలుగురు అప్రూవర్ల కు శిక్ష విధించింది. 2002లో జరిగిన గోద్రా అనంతర అల్లర్లకు ప్రతీకారంగానే ఈ దాడులు జరిపినట్లు నాడు వార్తలు వచ్చాయి. తర్వాత ఇండియన్ ముజాహిదీన్ బాధ్యత ప్రకటించుకుంది. ఈ కేసు విచారణ సమయంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 24 మంది నిందితులు టన్నెల్ తవ్వి జైలు నుంచి తప్పించుకునేందుకు యత్నించారు. అయితే ఆ కుట్రను పోలీసులు భగ్నం చేశారు.

# భూములు ఇచ్చిన రైతులకు 40వేల కౌలు

వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రెండో దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతుల గురించి చర్చించారు. రైతులకు యాన్యుటీ, వ్యవసాయ రుణమాఫీ, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు, మంత్రుల కమిటీ సిఫారసు మేరకు వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై చర్చించారు. ఇనాం భూముల కోసం దేవాదాయశాఖకు రూ.159 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అమరావతి 25 టౌన్‌షిప్‌ల్లో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఉండేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. రాత్రిలోగా భూములివ్వనివారికి రేపు భూ సేకరణ అమలు చేస్తామన్నారు. ఇప్పటికే ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్ 2.5 ఎకరాలకు అమలు చేస్తున్నామని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధి, రెండో దశ ల్యాండ్ పూలింగ్, రైతులకు యాన్యుటీ, వ్యవసాయ రుణమాఫీ, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు, వివిధ సంస్థలకు భూ కేటాయింపులు సహా తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వివరించారు. సమావేశం అనంతరం మీడియాకు మంత్రి నారాయణ వివరాలు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి ఏడాది జరీబు భూములకు ఎకరానికి రూ.5 వేల చొప్పున, మెట్ట భూములకు ఎకరానికి రూ.3 వేల చొప్పున యాన్యుటీ పెంపునకూ అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ కంఠాల్లో భూములు కోల్పోయిన వారికి ఏడాదికి రూ.10 వేల చొప్పున చెల్లించాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. కొత్తగా ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో భూములు ఇచ్చే రైతు కుటుంబాలకు వ్యవసాయ రుణమాఫీ అమలు చేయాలని అథారిటీ నిర్ణయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇంకా భూములు ఇవ్వని రైతులకు మంగళవారం రాత్రి వరకు అవకాశం కల్పిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ఆ తర్వాతా భూములు ఇవ్వకపోతే బుధవారం నుంచి భూసేకరణ పక్రియను అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే జారీ చేసిన ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్‌ను 2.5 ఎకరాల భూమికీ అమలు చేయనున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యం

ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేస్తూ 'డిజిటల్ గవర్నెన్స్' దిశగా చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 4800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా.. ఇందులో 4300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసినా, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్ తో సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. ఇందుకు వివిధ విభాగాల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. కమిటీ 100 రోజుల్లో ఈ అంశాన్ని కొలిక్కి తీసుకు రావాలని ఆదేశించారు. హెల్త్ కార్డులు, ఇతర బెనిఫిట్స్ అమలు చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను కూడా డిజిలైజ్ చేయాలన్నారు. నిరంతరం మానీటరింగ్ చేసేందుకు ఆర్థిక శాఖ విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, హెచ్ఆర్డీ వైస్ చైర్మన్ శాంతి కుమారి, వేతన సవరణ కమిషనర్ ఎన్. శివ శంకర్,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళికా విభాగం కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఇబ్రహీంపట్నం, మేడ్చల్, మహేశ్వరంలకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తనపై ఉంచిన విశ్వాసం వల్లే రాష్ట్రంలో కీలకమైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా సేవ చేసే అవకాశం లభించిందన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇప్పటికే రూ.85 కోట్ల విలువైన రహదారి పనులు పూర్తి చేశామని, మరో రూ.275 కోట్లతో పలు రహదారి అభివృద్ధి పనులు చేపడుతు న్నామని తెలిపారు. అదనంగా రూ.100 కోట్ల విలువైన కొత్త రహదారి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. పార్టీలు వేర్వేరు అయినప్పటికీ అభివృద్ధి విషయంలో అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, జాతీయ రహదారుల విస్తరణ, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో రూ.338 కోట్లతో 140కు పైగా రహదారి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాలు, బస్తీల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. లక్ష్మీరెడ్డి పాలెం వద్ద ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి రూ.338 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరు కావడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఇందులో సుమారు రూ.275 కోట్ల పనులు నేరుగా ఇబ్రహీంపట్నం పరిధిలో చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో 200 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, రహదారుల విస్తరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. అలాగే రూ.2,300 కోట్లతో సమీకృత మార్కెట్ ఏర్పాటు ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, భవనాల శాఖ ద్వారా భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రధాన రహదారులను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి, పెట్టుబడులు, ప్రాంతీయ అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

(మొదటి పేజీ తరువాయి)

లేకపోయింది. తన వంతుగా సింగరేణికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నా' అని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. 39 వర్కింగ్ మైన్స్‌లో 21 అండర్ గ్రౌండ్ మైన్స్, 18 ఓపెన్ కాస్ట్ మైన్స్ ఉన్నాయని.. సుమారు 6 నుంచి 8 జిల్లాల్లో సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్నాయని అన్నారు. లక్షలాది ప్రజల గుండెచప్పుడు సింగరేణి అని వెల్లడించారు. సింగరేణికి సంబంధించిన మేజర్ మైనింగ్ ప్రాజెక్టుల ఎన్విరాన్మెంటల్, ఫారెస్ట్ క్లియరెన్స్‌లను వేగవంతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలోనూ సింగరేణి కార్మికులు భాగస్వాము లయ్యారని తెలిపారు. కార్మికుల ధైర్యాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. ఒడిశాలో నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి వచ్చేలా కృషి చేసినట్లు తెలిపారు. సింగరేణి పురోగతికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణతో పాటుగా ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు గనుల వేలంలో పాల్గొనేలా సింగరేణి ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో సుమారు 340 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయన్నారు. 30 నుంచి 35 సంవత్సరాలకు సరిపోయే బొగ్గు ఉందని తెలిపారు. ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే అవకాశం సింగరేణికి లభించిందని.. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు కేటాయించామని కిషన్ రెడ్డి తెలిపారు. తాడిచర్ల-2 బొగ్గు గనులపై తుది నిర్ణయం తీసుకున్నామన్నారు. దాదాపు 182 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్న ఈ బ్లాక్ ద్వారా.. ఏటా 6 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దాదాపు 40 నుంచి 50 ఏళ్ల పాటు ఈ గని నుంచి బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని చెప్పుకొచ్చారు. దీని ద్వారా మొత్తంగా రూ.64,000 కోట్లకు పైగా రెవెన్యూ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నేరుగా సింగరేణికి ఈ గని ఇవ్వడం ద్వారా ఆక్షన్ ప్రీమియం చెల్లింపు లేని కారణంగా ఆ సంస్థకు కనీసం రూ.2,550 కోట్లు మిగులుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి రాయల్టీ సహా వివిధ మార్గాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# చరిత్ర సృష్టించిన మోదీ..

## ఇండోనేషియా పార్లమెంట్‌లో ప్రసంగించిన తొలి భారత ప్రధాని



**జకార్తా** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఇండోనేషియా పర్యటనలో చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించారు. జకార్తాలో మంగళవారం ఇండోనేషియా పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఇరు దేశాల మధ్య ఉన్న నాగరికత, చారిత్రక వారసత్వ సంబంధాలను గుర్తుచేస్తూ, ప్రాంతీయ స్థిరత్వం కోసం ఉమ్మడిగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన తన ప్రసంగంలో నొక్కిచెప్పారు.

భారత్, ఇండోనేషియాలను సముద్రాలు వేరుచేయడం లేదని, చరిత్ర, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువలనే వారధులు రెండు దేశాలను అనుసంధానం చేస్తున్నాయని మోదీ పేర్కొన్నారు. రామాయణ, మహాభారత కాలం నుంచి ఇరు దేశాల మధ్య దృఢమైన సాంస్కృతిక బంధం ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా తమకు ఘన స్వాగతం పలికిన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు, పార్లమెంట్‌లో ప్రసంగించే అరుదైన అవకాశం కల్పించిన స్పీకర్‌కు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఇండోనేషియా ఎన్నికల వ్యవస్థ ఆధునికీకరణకు భారత్ పూర్తి సహకారం అందిస్తుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) అభివృద్ధిలో తోడ్పాటునందిస్తామని, అదేవిధంగా ఇండోనేషియాలో ఐఐఎం బెంగళూరు క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. భారత ప్రభుత్వ పథకాలను తమ దేశంలోనూ అమలు చేస్తామని గతంలో ఇండోనేషియా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "మిత్రుల మధ్య కాపీరైట్లు ఉండవు" అని మోదీ చమత్కరించడంతో సభలో నవ్వులు విరిశాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న సుహృద్భావ వాతావరణానికి ఈ వ్యాఖ్య అద్దం పట్టింది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం రెండు దేశాల మధ్య సహకారం అత్యంత కీలకమని ప్రధాని ఉద్ఘాటించారు. జూలై 6 నుంచి 11 వరకు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి - మడిపెల్లి లక్ష్మయ్య




పెద్దపల్లి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పాలకుర్తి మండలం రాణపూర్ గ్రామానికి చెందిన మడిపెల్లి లక్ష్మయ్య తనపై కులం పేరుతో దూషించి, ప్రాణహాని కలిగించేలా బెదిరించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తన భూమిలో రోడ్డు నిర్మాణం చేపడుతూ మట్టిని తొలగించడంతో పాటు తన తండ్రి సమాధి స్థలాన్ని కూడా తవ్వి అవశేషాలను పక్కకు పడేశారని ఆరోపించారు. ఈ విషయంపై ప్రశ్నించగా బయ్యపు మనోహర్ రెడ్డి అసభ్య పదజాలంతో దూషించి, ప్రాణహాని కలిగించేలా బెదిరించాడని తెలిపారు.పలువురు ప్రత్యక్షంగా చూశారని, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ, సంబంధిత వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు ఇతర చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి 4కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు.

## ఆత్మ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహణ

కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఆత్మ మేనేజ్మెంట్ కమిటీ, జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది.ఆత్మ పథకం సంచాలకుడు బి. చత్రు నాయక్ మాట్లాడుతూ జిల్లాకు రూ.19.394 లక్షల నిధులు మంజూరయ్యాయని, వీటితో 60 క్షేత్ర ప్రదర్శనలు, 24 శిక్షణ కార్యక్రమాలు, 8 పొలంబడులు, ఒక కిసాన్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.కె.వి.కె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే. వెంకటేశ్వరరావు వరి, పత్తి పంటల్లో నానో ఎరువులు, జీవ ఎరువులు, ప్రకృతి వ్యవసాయం, నాటు కోళ్ల పెంపకం పై శిక్షణలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఉద్యాన శాఖ అధికారి తీగజాతి కూరగాయల పంటలో సమగ్ర సస్యరక్షణ, ఆయిల్ ఫామ్ తోటల్లో అంతర పంటల సాగుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా మత్స్యశాఖ అధికారి చేపల పెంపకం పై అవగాహన కార్యక్రమాలకు అనుమతి కోరారు.ఈ సమావేశంలో మానకొండూర్ వ్యవసాయ సహాయ సంచాలకుడు శ్రీధర్, వ్యవసాయ మార్కెటింగ్ అధికారి, ఆత్మ జిల్లా కమిటీ సభ్యులు, చైర్మన్లు, బిటిఎమ్స్, ఏటీఎంలు పాల్గొన్నారు.




## క్యూబా రాయబారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వంశీ కృష్ణ గడ్డం

పెద్దపల్లి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పెద్దపల్లి పార్లమెంటు సభ్యుడు జి. వంశీ కృష్ణ గడ్డం న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసంలో క్యూబా రిపబ్లిక్ రాయబారి జువాన్ కార్లోస్ మార్సాన్ అగ్వెలెరాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా భారత్--క్యూబా ద్వైపాక్షిక సంబంధాలు, ప్రజల మధ్య పరస్పర అవగాహన, సహకారాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. ఎంపీ వంశీ కృష్ణ గడ్డం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ--క్యూబా మాజీ అధ్యక్షుడు ఫిడెల్ కాస్ట్రో మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాలు రెండు దేశాల సహకారానికి బలమైన పునాది వేశాయని గుర్తు చేశారు. తన తాతగారు కాకా వెంకటస్వామి ఆ చారిత్రక కాలానికి ప్రత్యక్ష సాక్షిగా నిలిచారని పేర్కొన్నారు. భారత్--క్యూబా సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా ఇటువంటి సమావేశాలు దోహదపడతాయని ఆయన అన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లాలో ఘనంగా జరిగాయి.బెజ్జెంకి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు వల్లూరి పరశురాములు జెండా ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్, వార్డు సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. చొప్పదండి మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలో 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు చిలుక దేవయ్య మాదిగ జెండా ఆవిష్కరించి, మాదిగల హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ గత 31 ఏళ్లుగా నిరంతరం పోరాడుతోందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లోనూ పార్టీ ఆశయాల సాధన కోసం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మందా రాజు మాదిగ, జిల్లా అధ్యక్షుడు బెజ్జెంకి అనిల్ మా గ, మండల ఇంచార్జ్ తడగొండ శంకర్ మాదిగ, డప్పు సంఘం అధ్యక్షుడు మ్యాకల అంజయ్య మాదిగ, సీనియర్ నాయకురాలు గజ్జల రాజే శ్వరి, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, మ హాజన సోషలిస్ట్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.





## ఘనంగా ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ జన్మదిన వేడుకలు



హుస్నాబాద్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): హుస్నాబాద్ గాంధీ చౌరస్తాలో ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ 32 ఏళ్ల పాటు నిరంతర పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కేంద్రాన్ని ఒప్పించి సుప్రీంకోర్టులో అనుకూల తీర్పు వచ్చేలా కృషి చేశారని, రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు.మాదిగలు వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకుని సామాజిక--ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మందకృష్ణ మాదిగ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఎనగందుల లక్ష్మీనారాయణ, కాదాసు థామస్, సీనియర్ నాయకులు బత్తుల చంద్రమౌళి, గడిపె కొమురయ్య, పట్టణ అధ్యక్షుడు గడిపె మల్లేష్, మండల అధ్యక్షురాలు సిరిగిరి కనకమ్మ, నియోజకవర్గ నాయకులు రాయికుంట చందు, భోనగిరి రవి, లాజరస్, గడిపె సింగరి, బత్తుల రవీందర్, దొబ్బల మల్లేష్, కుమార్ స్వామి, బాలవ్వ, కొమురయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఇంజనీర్‌కు ఘన సన్మానం




కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నీటి పారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన చొల్లేటి బుచ్చిరెడ్డిని వీ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, బుచ్చిరెడ్డి ఉద్యోగానికి మాత్రమే పదవీ విరమణ పొందారని, ఆయన సేవా తపన, నిజాయితీ, మానవీయ విలువలకు పదవీ విరమణ ఉండదని అన్నారు. కుటుంబ విలువలు, భారతీయ సంస్కృతిని చాటిచెప్పిన ఆదర్శ వ్యక్తిగా నిలిచారని కొనియాడారు.జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇరిగేషన్ ఇంజనీర్ రైతు ఆశలను సాకారం చేసి వేలాది కుటుంబాల జీవితాల్లో సంతోషాన్ని నింపే మహోన్నత శిల్పి అని పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి సౌమ్య స్వభావి, కల్మషం లేని వ్యక్తిగా ఉద్యోగుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, టీఎన్జీవోలు, టీజీవోలు, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ.. ఓటర్లకు సౌలభ్యమా.. సవాలా?

ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే ప్రాణాధారం. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఖచ్చితంగా నమోదై ఉండేలా ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రస్తుతం ఆమనగల్లు మున్సిపాలిటీ, మండల పరిధిలో చర్చనీయాంశంగా మారింది. ఓటరు జాబితా పరిశుభ్రతకు ఈ ప్రక్రియ దోహదపడుతున్నప్పటికీ, ఫారాల నింపడంలో సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఆందోళన కలిగిస్తున్నాయి.ఇటీవల ఇంటింటికీ పంపిణీ చేసిన ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలు నిరక్షరాస్యులు, వృద్ధులు, దివ్యాంగులు, రోజువారీ కూలీలకు భారంగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. చదవడం, రాయడం తెలియని వారు ఫారాలను స్వయంగా నింపలేక ఇతరుల సహాయం కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. రోజువారీ కూలి పనులపై ఆధారపడే కుటుంబాలు ఫారాల కోసం పనులు మానుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఫారాల్లో నమోదు చేయాల్సిన వివరాలు, జత చేయాల్సిన ధ్రువపత్రాలు, అనుసరించాల్సిన విధానంపై స్పష్టమైన అవగాహన లేకపోవడంతో చాలామంది అయోమయానికి గురవుతున్నారు. కొందరు అసంపూర్ణంగా ఫారాలు సమర్పిస్తుండగా, మరికొందరు గడువులోపు ప్రక్రియ పూర్తి చేయగలమా అనే సందిగ్ధంలో ఉన్నారు.ఓటరు జాబితా ఖచ్చితత్వాన్ని సాధించాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం. అందుకు అనుగుణంగా అధికారులు ప్రతి గ్రామం, వార్డులో ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉచితంగా ఫారాలు నింపే సౌకర్యం కల్పించడంతో పాటు అవసరమైన ధ్రువపత్రాలు, ప్రక్రియపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు .ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు, రోజువారీ కూలీల కోసం ప్రత్యేక సహాయక బృందాలను ఏర్పాటు చేసి ఇంటి వద్దే సేవలు అందిస్తే మరింత మంది అర్హులైన ఓటర్లు సులభంగా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా, వారి ఓటు హక్కును పరిరక్షించే ప్రజా సేవగా ఎస్ఐఆర్ ప్రక్రియ అమలైతేనే ఎన్నికల సంఘం లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరినట్లవుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.





## జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ -2026 ప్రారంభం




కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో 3వ జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్--2026 కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ప్రారంభమైంది. జూలై 7, 8 తేదీల్లో జరిగే ఈ పోటీల్లో కరీంనగర్, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన 91 మంది అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు.సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, ఈ మీట్ ద్వారా పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలు, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు. శాస్త్రీయ దర్యాప్తు, యాంటీ సబోటేజ్ చెక్, డాగ్ స్క్వాడ్, కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలను మల్టీ జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని చెప్పారు.విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలు అందజేయబడతాయి. బంగారు పతక విజేత లకు రూ.3 లక్షలు, మూడు అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్లు, వెండి పతక విజేతలకు రూ.2 లక్షలు, రెండు అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్లు, కాంస్య పతక విజేతలకు రూ.1 లక్ష, ఒక అడ్వాన్స్ ఇన్‌క్రిమెంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వేణుగోపాల్, వెంకట స్వామి, ఇతర జిల్లాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తీరినవాడికి తిరుపతి... తీరని వాడికి తిరుమలయ్య గుట్ట!

- వేలాది మంది భక్తులు దర్శించే పుణ్యక్షేత్రానికి రహదారి కూడా కరువు
- కోట్ల భవనాలకు నిధులు... భక్తుల కోసం కొన్ని కిలోమీటర్ల రోడ్డు మాత్రం లేదా?



**వనపర్తి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజలకు సేవలందించేందుకు కోట్లాది రూపాయలతో కార్యాలయాలు, ప్రభుత్వ భవనాలు, అధికారుల నివాస సముదాయాలు నిర్మిస్తున్న పాలకులు, అధికార యంత్రాంగం... వేలాది మంది భక్తులు నిత్యం దర్శించే వనపర్తి సమీపంలోని తిరుమలయ్య గుట్ట అభివృద్ధిని మాత్రం ఎందుకు విస్మరించిందనే ప్రశ్న భక్తుల నుంచి వ్యక్తమవుతోంది.ప్రధాన రహదారి నుంచి కేవలం రెండు నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రానికి నేటికీ సరైన రహదారి లేకపోవడం భక్తులను తీవ్రంగా కలిచివేస్తోంది. చిన్నారులు, మహిళలు, వృద్ధులు కంకర రాళ్లు, గుంతలతో నిండిన దారిలో నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుండగా, వర్షాకాలంలో పరిస్థితి మరింత దుర్భరంగా మారుతోంది. దర్శనానికి వచ్చే భక్తులు ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.ఒకప్పుడు అరుదైన ఔషధ మొక్కలు, విలువైన వృక్ష సంపదతో ప్రసిద్ధి చెందిన ఈ కొండ ప్రకృతి సోయగాలతో పాటు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించే పవిత్ర క్షేత్రంగా పేరుగాంచింది. అయితే భక్తుల సంఖ్య ఏటా పెరుగుతున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం స్థానికులను, భక్తులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.ప్రతి నెల 7వ తేదీన వందలాది మంది భక్తులు స్వచ్ఛందంగా అల్పాహార పంపిణీ, చలివేంద్రాల ఏర్పాటు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ భక్తిని చాటుతున్నారు. ప్రజలు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తుంటే, ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా తమ బాధ్యతను గుర్తించి ఈ క్షేత్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.భక్తుల అభిప్రాయం ప్రకారం, కేవలం రెండు నుంచి మూడు కిలోమీటర్ల మేర నాణ్యమైన రహదారి నిర్మాణంతో పాటు తాగునీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, విశ్రాంతి షెడ్లు, పారిశుద్ధ్య వసతులు కల్పిస్తే తిరుమలయ్య గుట్ట ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశముంది. దీంతో స్థానిక ఆర్థిక వ్యవస్థకూ ఊతం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.గ్రామీణాభివృద్ధి శాఖ, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ శాఖ, సంబంధిత ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తిరుమలయ్య గుట్టకు రహదారి నిర్మాణం చేపట్టడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.పెద్ద పుణ్యక్షేత్రాల అభివృద్ధికే పరిమితం కాకుండా ప్రజలకు చేరువలో ఉన్న స్థానిక దేవాలయాలు, ఆధ్యాత్మిక క్షేత్రాల పరిరక్షణ, అభివృద్ధి కూడా ప్రభుత్వ బాధ్యతేనని భక్తులు గుర్తుచేస్తున్నారు. "భక్తి ఉన్న చోట భరోసా కూడా ఉండాలి... తిరుమలయ్య గుట్టకు రహదారి ఎప్పుడు?" అనే ప్రశ్నకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని స్థానికులు పేర్కొంటున్నారు.

# బీసీ గురుకుల ఆర్సీఓ అక్రమాలపై ఫిర్యాదు



**దేవరకొండ, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నల్గొండ జిల్లా బీసీ గురుకుల ఆర్సీఓ ఈ. స్వప్న అక్రమాలపై అధికారికంగా ఫిర్యాదు చేశారు.మాసబ్‌ట్యాంక్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే ఆఫీస్‌లో సెక్రటరీ శ్రీ బడుగు సైదులు, ప్రిన్సిపల్ సెక్రటరీ బాలమయాదేవికి ఆయన రెండు పేజీల లేఖ సమర్పించారు. ఇందులో ఆర్సీఓ స్వప్నపై పలు ఆరోపణలు చేశారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ సీఈసీ గ్రూపులో కావాలనే సీట్లు భర్తీ చేయకపోవడం, కుల వివక్షతో వ్యవహరించడం, విద్యార్థులు-- తల్లిదండ్రులపై దురు సుగా ప్రవర్తించడం, అసభ్య పదజాలం ఉపయోగించడం, డెమోల పేరిట డబ్బు వసూలు చేయడం వంటి అంశాలను వివరిం చారు. డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, "బీసీ గురుకులలో పనిచేస్తూ బీసీ వ్యతిరేకంగా ప్రవర్తించడం అసహ్యం. ఆమె అవినీతి, అక్రమాలను ఎండగట్టాం. ఒక వారం రోజుల్లో చర్యలు తీసు కోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం" అని హెచ్చరి ంచారు .సెక్ర కటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీలు ఈ ఫిర్యాదును నిషితంగా పరి శీలి ంచి, త్వరలోనే చర్యలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీఈడీ కళాశాలల అక్రమాలపై విద్యార్థి సంఘాల నిరసన




**నందికొట్కూరు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు పట్టణంలోని శ్రీ సాయి బీఈడీ కళాశాలతో పాటు నియోజకవర్గంలోని పలు బీఈడీ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని ఆరోపిస్తూ విద్యార్థి సంఘాలు నిరసన చేపట్టాయి.ఏఐఎఫ్డీఎస్, ఏవీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు మా ట్లాడుతూ, "నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనలను రాయలసీమ యూనివర్సిటీ అధికారులు తుంగలో తొక్కి, అక్రమంగా కళాశాలలకు అండదండలు ఇస్తున్నారు. స్థానిక విద్యార్థులకు సీట్లు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాల వారికి కేటాయించడం దందాగా మారింది" అని విమర్శించారు.విద్యార్థి నాయకులు దక్క కుమార్, నాగరాజు హెచ్చరిస్తూ, "బీఈడీ కోర్సులు చదివే యువత లేరా? స్థానికులకు అవకాశాలు ఇవ్వకుండా, మౌలిక వసతులు లేకుండా, ల్యాబ్‌లు లేకుండా, బోధనా సిబ్బంది లేకుండా కళాశాలలు నడపడం సిగ్గుచేటు. గుర్తింపులు రద్దు చేయకపోతే ఉన్నత విద్యాశాఖ కార్యాలయ ముట్టడి చేస్తాం" అన్నారు.పట్టణ పోలీసులు చొరవ తీసుకొని నిరసనను సర్దిచెప్పినా, విద్యార్థి సంఘాలు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో బెస్త అశోక్ కుమార్, రాజేష్, రవి, రాము, ఉపేంద్ర, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సిఐని అదానీ గ్రూప్‌కు అప్పగించడాన్ని నిలిపివేయాలని సీఐటీయూ డిమాండ్




**నల్లగొండ, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) సైలో పథకాన్ని అదానీ గ్రూప్‌కు అప్పగించడాన్ని తక్షణమే నిలిపివేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి సలీం, జిల్లా ఉపాధ్యక్షుడు దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు.నల్లగొండలోని సుందరయ్య భవన్లో మంగళవారం జరిగిన ఎఫ్‌సిఐ హమాలి వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) విస్తృత సమావేశంలో వారు మాట్లాడుతూ, "దేశ ఆహార భద్రతా మౌలిక సదుపాయాలను కార్పొరేటీకరించడానికి జరుగుతున్న ప్రమాదకరమైన ప్రయత్నం ఇది" అని విమర్శించారు.వారి వివరాల ప్రకారం, మొత్తం 134 సైలో కాంట్రాక్టుల్లో 110 కాంట్రాక్టులు అదానీ అగ్రి లాజిస్టిక్స్ లిమిటెడ్, లీప్ ఇండియా ఫుడ్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలకు రూ.16,500 కోట్లకు దక్కాయి. దీంతో 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 46.5 లక్షల మెట్రిక్ టన్నులు ఈ రెండు సంస్థల ఆధీనంలోకి వెళ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.అదానీ గ్రూప్ ధాన్యాగారాలను పంపిణీ కేంద్రాలకు అనుసంధానించేందుకు భారీ ప్రైవేట్ రైల్వే నెట్‌వర్క్ నిర్మిస్తోందని, దీని ద్వారా ధాన్యం సేకరణ, నిల్వ, రవాణా, ఎగుమతి వరకు సరఫరా గొలుసు మొత్తం కార్పొరేట్ నియంత్రణలోకి వెళ్తుందని వారు పేర్కొన్నారు .సీఐటీయూ నేతలు మాట్లాడుతూ, "రైతుల పోరాటాల వల్ల మూడు వ్యవసాయ చట్టాలు రద్దయినా, ఇప్పుడు ఎఫ్‌సిఐని బలహీనపరుస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు చట్టపరమైన హామీ ఇవ్వకుండా, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోంది ప్రభుత్వం" అని ఆరోపించారు.ప్రభుత్వ పెట్టుబడులతో ఎఫ్‌సిఐ మౌలిక సదుపా యాలను బలోపేతం చేయాలని, కార్పొరేట్ సంస్థలకు అప్పగిం చకూడదని వారు డిమాండ్ చేశారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ, మంత్రిత్వ శాఖల పాత్రపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఏర్పాటు చేసి విచారణ జరపాలని కోరారు. కార్మిక వర్గం ఏకమై తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అవుట రవీందర్, సుంకరబోయిన వెంకన్న, పాలకూరి సైదులు, నరముల రమేష్, రామ ులు, గణేష్, మేకల రవి, శ్రీనివాస్, ప్రభాకర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సుడా నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 25వ డివిజన్ బుట్టిరాజరాం కాలనీలో రూ.20 లక్షల సుడా నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్ గంట శ్రీనివాస్ ప్రతిపాదన మేరకు ఈ పనులు చేపట్టినట్లు సుడా చైర్మన్ తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిధులు సమకూర్చి మరిన్ని పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంట కల్యాణి, దండి రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అగ్గడి జగన్, ఖాదిర్ గౌస్ ఖాన్, అక్బర్ హైదర్, రాజారాం మొగిలి, రాసూరి శ్రీను, అగ్గడి వరుణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన




**కరీంనగర్ రూరల్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్పిక్ మెకే సంస్థ ఆధ్వర్యంలో నగునూరు ఉన్నత పాఠశాలలో ప్రముఖ జాతీయ కూచిపూడి కళాకారిణి శ్వేతా ప్రసన్న ప్రదర్శన ఆకట్టుకుంది. రెండు గంటలపాటు సాగిన ఈ కార్యక్రమంలో మహాభారతం, భాగవతం, రామాయణంలోని ఘట్టాలను ఆమె తన అభినయంతో విద్యార్థులకు పరిచయం చేశారు. నృత్యంలోని కొన్ని మెళుకువలను నేర్పుతూ ఏకాగ్రత, క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడంలో భారతీయ కళారూపాల ప్రాధాన్యతను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అన్నమనేని తిరుపతిరావు మాట్లాడుతూ, పాశ్చాత్య ప్రభావం మధ్య భారతీయ సంస్కృతి వారసత్వాన్ని విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ సందర్భంగా శ్వేతా ప్రసన్నను శాలువాతో సత్కరించి, భారతమాత చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో ఆప్ కమిటీ చైర్‌పర్సన్ పెంచాల నవ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మూగజీవాలు కరెంట్ షాక్ తో మృతి



**హుస్నాబాద్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎల్కతుర్తి మండలం దామర గ్రామంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతూ ఉండటంతో పాడి ఆవు, పెంపుడు కుక్క కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాయి. రైతు కుమారుడు చింటూ కూడా షాక్ తగిలినా అదృష్టవశాత్తూ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.రోజుకు 10 లీటర్ల పాలు ఇస్తూ కుటుంబానికి జీవనోపాధిగా ఉన్న ఆవు మరణించడంతో రైతు కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసింది. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల అమాయక జంతువులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పాత తీగలను తొలగించి కొత్త తీగలు ఏర్పాటు చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేశారు. అలాగే మృతి చెందిన ఆవుకు తగిన నష్టపరిహారం అందించి బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ



**కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సుభాష్‌నగర్ బౌద్ధ విగ్రహం చౌరస్తాలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా నాయకురాలు ఆసియా సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని, బీసీలకు రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వం మొండి వైఖరిని విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 6న ప్రొఫెసర్ జయశంకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాదులో జరిగే బీసీ శంఖారావాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, మానకొండూరు ఇంచార్జ్ బుడిగ పరుశరాములు గౌడ్, రంగరవేణి లక్ష్మణ్, జంగా అపర్ణ, జైపాల్ రెడ్డి, ఎండి రజీ, హుస్సేన్, ఎండి సుల్తానా, శారద, గుర్రం సత్యం గౌడ్, నగునూరి రమేష్, గుగులోతు దివ్య, పూజ, సుశీల, వాణి, కుదాడి రజిత, జీవన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ భాగంగా విస్తృత తనిఖీలు



**కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆపరేషన్ ముస్కాన్ భాగంగా కరీంనగర్ అర్బన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహి ంచారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సంపత్, ఏహెచ్‌టీయూ బృందంతో కలిసి భవన నిర్మాణ ప్రాంతాలు, హోటళ్లు, ఇతర ప్రదేశాల్లో బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలు, అక్రమ రవాణాకు గురైన చిన్నారులపై పరిశీలనలు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు, హోటల్ యజమానులకు బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, అక్రమ రవాణా నివారణపై అవగాహన కల్పించారు. ఎక్కడైనా పిల్లలు ఇలాంటి పరిస్థితుల్లో కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ బృందం సభ్యులు మల్లేశం, సురేందర్ పాల్, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ఎమ్మెల్యే విమర్శలు



**పెద్దపల్లి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం స్వార్థ ప్రయోజనాల కోసమే జరిగిందని, ఎండాకాలంలో నిర్మాణం చేస్తే వానకాలంలో కూలిపోయే పరిస్థితి వస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు విమర్శి ంచారు. నందన గార్డెన్స్‌లో కాంగ్రెస్ నాయకులతో సమావేశంలో మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృథా చేసి, కాళేశ్వరం ప్రాజెక్టును కుటుంబ ప్రయోజనాల కోసం నిర్మించిందని అన్నారు. ఐదు సంవత్సరాల్లో 900 టీఎంసీల నీరు ఎత్తిపోసినట్లు చెప్పినా, వాస్తవానికి కేవలం 114 టీఎంసీల నీరు మాత్రమే ఎల్లంపల్లికి చేరిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ప్రపంచంలో ఎనిమిదో వింతగా చూపించి ప్రజలను మోసగించారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, మిడ్ మానేరు, లోయర్ మానేరు వంటి ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలో నిర్మాణమయ్యాయని, అవి ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ చైర్మన్లు, పట్టణ కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలలో ఉచిత ఆయుర్వేద మందుల పంపిణీ

**తిమ్మాపూర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానసిక వికలాంగుల పిల్లల ఆరోగ్యం కోసం ప్రజ్వల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం ఎల్.ఎం.డి కాలనీలోని ప్రత్యేక పాఠశాలలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి నుంచి డాక్టర్ దాదీస్ ఆయుర్వేదిక్ నేచర్ క్యూర్ వైద్యులు విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 300 మందికి పైగా పాల్గొ న్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు వైద్యశ్రీ వెంకట్రావు మాట్లాడుతూ, ప్రకృతి సిద్ధమైన ఆయుర్వేద మూ లికలతో చికిత్స ద్వారా అనారోగ్య సమస్యలు దూరమవుతాయని, మానసిక వికలాంగుల పిల్లలకు తగిన మందులు అందించి వారి మేధో శక్తి పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని,




భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యూ.వో ఇనయతుల్లా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాల సహకార పరపతి సంఘం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గంగుల రాంరెడ్డి



**మానకొండూర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్‌గా గంగుల రాంరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే సంఘం డైరెక్టర్లుగా బాకారపు సమ్మయ్య, కంకణాల రామ్మోహన్ రెడ్డి, పి. కనక రాజేశం, చిలుముల అంజలీదేవి, కనకం ఎల్లయ్య, యాళ్ల సుధాకర్ రెడ్డి, గోస్కుల భూమయ్య, మంద వీరయ్య, పెద్ది శ్రీశైలం, మహ్మద్ రజియా, రెడ్డి రవి ప్రమాణం చేశారు. అనంతరం గంగుల రాంరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ యమునారాణి, ముఖ్యకార్యని ర్వహణాధికారి మడ్డి తిరుపతి, మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి రమేశ్, పార్టీ నాయకులు కరివేద సత్యనారాయణ రెడ్డి, కనకం కుమార్, మాతంగి సహదేవ్, మర్రి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ వస్తువులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హుస్నాబాద్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహారాష్ట్ర నుండి సిరిసిల్ల కేంద్రంగా హుస్నాబాద్‌లో నెలకు రెండు టన్నుల కల్తీ చాపత్తి విక్రయిస్తున్నారని ఆరోపణలు వెలువడ్డాయి. చాపత్తిలో బూజు పట్టి, యాలకుల బదులు జరజ వాసన రావడం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని ఫిర్యాదులు అందాయి. ఫుడ్ ఇన్స్పెక్టర్ రాధిక కిరాణం వద్ద తనిఖీ చేసి శాంపిల్స్ సేకరించారు. అలాగే పట్టణంలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ కలర్లు, అపరిశుభ్ర వంటపాత్రలు వాడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వ్యాపారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవా లని, కల్తీ ఆహారం విక్రయిస్తున్న వారిపై వెంటనే తనిఖీలు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.





## రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచన



**కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని సూచించారు. ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల్లోనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి, తప్పనిసరిగా బిల్లులు భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వచ్చిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎరువుల దుకాణాలు నిర్ణీత ధరలకే విక్రయించాలని, కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయి ంచడం, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధరల జాబితా స్పష్టంగా ప్రదర్శించి, తగిన నిల్వలు ఉంచి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచి ంచారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగిన సలహాలు ఇవ్వాలని, రైతులు--వ్యాపారులు పరస్పర సహకారంతో సాగు సీజన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఓటర్ ఎన్యూమరేషన్‌లో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



**సుల్తానాబాద్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని 10వ వార్డు గాంధీనగర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ అన్నయ్య--పుష్పలత గౌడ్ ఆధ్వర్యంలో ఓటర్ ఎన్యూమరేషన్ కార్యక్రమం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఇప్పటికే పేరు నమోదు అయిన వారు వివరాలు పరిశీలించి అవసరమైతే సవరణలు చేసుకోవాలని సూచించారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు, ఏజెంట్లు ప్రజలకు అవగాహన కల్పించి దొంగ ఓట్ల తొలగింపుపై దృష్టి పెట్టారు. మున్సిపల్ సిబ్బంది, బి.ఎల్.వోలు సమగ్రంగా పనిచేసి ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా నమోదు, సవరణలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పల్ల సురేష్, గౌ్రె బాయ్, వసీం, దేవరకొండ ప్రకాష్, అంతటి అభి, బి.ఎల్.వోలు, మున్సిపల్ సిబ్బంది, గాంధీనగర్ ప్రజలు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం ఎప్పుడు ...?



**రామగిరి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ఎన్నో సంవత్సరాలుగా రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలుగా ప్రస్తావించినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులు శాశ్వత ఉద్యోగులతో సమానంగా కష్టపడు తున్నప్పటికీ తక్కువ వేతనాలు, పరిమిత సౌకర్యాలతోనే పనిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోల్ ఇండియా ప్రమాణాలకు అనుగుణంగా న్యాయమైన వేతనాలు అమలు చేయాలని, సెక్యూరిటీ గార్డులకు పూర్తి స్థాయి ఈఎస్ఐ వైద్య సౌకర్యాలు కల్పి ంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించడం సరికాదని, కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల వెంకన్న, ఆరెపల్లి రాజన్న, పారంకుశ శ్రీనివాసచారి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, గొంతుల సురేష్, మరుగు శ్రీకాంత్, సారయ్యతో పాటు అధిక సంఖ్యలో సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను సర్వే చేసి ఫెన్సింగ్ వేయాలి - కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లాలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలకు గురికాకుండా అన్ని మండలాల్లో సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కె. హైమావతి తహసీల్దార్లను ఆదేశించారు. మంగళవారం కొండపాక, చిన్నకోడూరు, కొమురవెల్లి మండలాల్లో ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్, రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సంక్షేమ పథకాల అమలుకు భూముల పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకంపై జరిమానా



**హుస్నాబాద్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కమిషనర్ టీ. మల్లికార్జున్ ఆదేశాలతో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం ఆధ్వర్యంలో ఆరు దుకాణాలపై రూ. 6,000 జరిమానా విధించారు. మైసూర్ బేకరీకి రూ. 1,500, రాజస్థాన్ ఆశా పూరి స్వీట్ హౌస్, ఎస్ఎల్‌వి బెంగళూరు బేకరీ, రాందేవ్ జనరల్ స్టోర్, హనుమాన్ జనరల్ స్టోర్స్‌లకు రూ. 1,000 చొప్పున, ఆర్ఎస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌కు రూ. 500 జరిమానా విధించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే ఉపేక్షించేది లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఇంజనీర్ రవికుమార్, జవాన్ శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**హుస్నాబాద్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సైదాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న డార్మిటరీ, మరుగుదొడ్లు, వంటగది నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పాటు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా పురోగతి, వసతి, ఆరోగ్య సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల బోధన తీరును అభినందిస్తూ, సులభతరమైన పద్ధతులను అమలు చేసి తరగతి గదుల్లో ఉత్సాహభరిత వాతావరణం కల్పించాలని సూచించారు. అలాగే పరిశుభ్రత, విద్యార్థుల సంక్షేమంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎంపీడీఓ యాదగిరి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ కట్టా రవీంద్రాచారి, జీసీడీఓ ఉమారాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


## సింగిల్ విండో చైర్మన్‌గా రొంటాల లక్ష్మారెడ్డి నియామకం



**మానకొండూర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానకొండూర్ మండలం దేవంపల్లి సింగిల్ విండో చైర్మన్‌గా పచ్చునూరు గ్రామానికి చెందిన రొంటాల లక్ష్మారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే డైరెక్టర్లుగా కొమ్మిడి సత్తిరెడ్డి, బాలగోని మల్లయ్య, సోమిడి మల్లయ్య, పిట్టల సంపత్, గోపు స్వప్న, వరాహాల చారి, గాడిచెర్ల కొమురయ్య, గుండా ప్రశాంత్, రేవెల్లి ఎల్లయ్య, వెల్మారెడ్డి సత్యనారాయణ రెడ్డి, నల్లెంగి ఐలయ్య, ఆరెల్లి నర్సమ్మ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా రొంటాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, విత్తనాలు, రుణాలు, ఇతర సహకార సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని, సంఘ అభివృద్ధికి పారదర్శకంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ముఖ్యకార్యనిర్వహణాధికారి మల్లికార్జున్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, ఎం. అశోక్, మాతంగి సహదేవ్, మర్రి కుమారస్వామి, గొల్లెన కొమురయ్య, తోట శ్రీనివాస్, కనకం అశోక్, ఎడ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
RNI - TELTEL/2023/87644
తెలుగు దినపత్రిక
బుధవారం,
జూలై 08, 2026


## పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



**కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, అవుట్‌పేషెంట్ రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్, పిల్లల టీకాల నిల్వ ఐఎల్ఆర్ రికార్డులను పరిశీలించారు. గ్రామస్థాయిలో సర్పంచ్, వార్డు సభ్యులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పంచాయతీ సెక్రటరీలు కలిసి ప్రతి వారము సమావేశాలు నిర్వహించి ఫీవర్ సర్వే, మెడికల్ క్యాంపులు, డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గర్భిణీ స్త్రీల చెకప్స్, అభా కార్డుల సృష్టి, 13 ఏళ్ల పైబడిన వారందరికీ స్క్రీనింగ్, 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పివి వ్యాక్సినేషన్ చేయాలని ఆదేశించారు. పాముకాటు, కుక్కకాటు మందులు నిల్వ ఉంచాలని, పరిశుభ్రత, తాగు నీటి వనరులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుకర్, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గన్‌మెన్లను వెనక్కి పంపిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం భద్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన గన్‌మెన్లను మరోసారి వెనక్కి పంపించారు. ఆయన మాట్లాడుతూ, "నాకు అదనపు భద్రత అవసరం లేదు. ప్రజా ప్రతినిధిగా నాకు ప్రజల ప్రేమాభిమానాలు, విశ్వాసమే నిజమైన భద్రత. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడం నా బాధ్యత" అని స్పష్టం చేశారు. ప్రజలతో నిత్యం మమేకమై అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ నిర్ణయాన్ని పార్టీ శ్రేణులు ప్రశంసిస్తూ, "నిజమైన ప్రజానాయకుడు మన బండారి లక్ష్మారెడ్డి" అని కొనియాడారు.

## రెండవ సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి కళాశాల విద్యార్థుల ప్రతిభ




**పెద్దపల్లి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన రెండవ సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పూదరి దుర్గభవాని 9.48 ఎస్జిపిఏ, బాతుల సుసన్య 9.28, పుట్ట అక్షయ 9.12, పుట్ట అశ్విత 9.08, ఠాకూర్ స్నేహిత 8.96, ముత్యాల సౌమ్య 8.96, పంబాల అనుష 8.92 ఎస్జిపిఏ సాధించారు. 8.0 పైగా ఎస్జిపిఏ సాధించిన విద్యార్థులు 23 మంది ఉన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జే. రవీందర్, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

## పీహెచ్‌సీ, పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ భవిష్ మిశ్రా



**ఖానాపూర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా పెంబి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో మందుల లభ్యత, వైద్య సేవలు, రోగుల సౌకర్యాలను పరిశీలించి సిబ్బంది స్థానికంగా ఉంటూ సేవలు అందించాలని సూచించారు. పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతపై ఉపాధ్యాయులు ప్రతి రోజూ శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల హాజరు 100శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం అందించే పథకాలు అందరికీ సక్రమంగా చేరేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ ఆఫీసర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**వెల్దండ, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండలంలోని రాఘయిపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడిన సామా శ్రీశైలంను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 7,000 తక్షణ ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, భరోసా ఇచ్చారు. తరువాత అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సామా రాజును కూడా ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ యాడ్మా సత్యం, మాజీ ఎంపీటీసీ, సింగిల్ విండో డైరెక్టర్ ఇస్లావత్ నాగులు నాయక్, ఉప్ప సర్పంచ్ మెండె కొండల్ గోవర్ధన్, బర్కం గణేష్, నాగుల శ్రీనివాస్, తార్ సింగ్, శ్రీను నాయక్, కన్సిరాం, శ్రీను, వజీర్, రాయికంటి గిరి, సత్తయ్య, యాదయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీస్ ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం



**సిద్ధిపేట, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ వర్గాలకు చెందిన, వార్షిక కుటుంబ ఆదాయం రూ. 3 లక్షల లోపు ఉన్న అభ్యర్థులు జూలై 12లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 19న ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది. మెరిట్ ఆధారంగా ఎంపికైన వారికి ఉచిత భోజనం, వసతి, ప్రిలిమ్స్--మెయిన్స్ పరీక్షలకు సమగ్ర శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల వారు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్




**కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ రూరల్ పోలీసులు తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీల సమయంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితుడు శివ (23), సరస్వతి నగర్ నివాసి. అతడు మహారాష్ట్రలోని బల్లార్షా నుంచి అర కిలో గంజాయి కొనుగోలు చేసి, చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఒక్కోటి రూ. 500కి విక్రయిస్తూ సుమారు రూ. 10,000 సంపాదించినట్లు విచా రణలో ఒప్పుకున్నాడు. నిందితుడి వద్ద లభ్ యమైన గంజాయిని పంచుల సమక్షంలో స్వా ధీనం చేసుకొని, ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద కేసు న మోదు చేసి రిమాండ్‌కు తరలి ంచాం. ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, కరీం నగర్ పరిసర ప్రాంతాల్లో గంజాయి సేవించడం, విక్రయించడం వంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఎస్ఐఆర్‌లో ప్రతి ఒక్కరి బాధ్యత అవసరం



**వెల్దండ, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల కేంద్రంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆమె మాటాడుతూ, "నా ఓటు -- నా హక్కు" అన్న నినాదంతో ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, వివరాలను సరిచేసు కోవాలని, కొత్త ఓటర్లను చేర్చుకోవాలని సూ చించారు. ఖచ్చితమైన ఓటరు జాబితా లేకుంటే ప్రజాస్వామ్యం బలపడదని, ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సమగ్ర సవరణలో అధికారులు ప్రతి ఇంటికీ చేరి అర్హులందరినీ జాబితాలో చేర్చాలని కోరారు. ఓటర్లకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు తీర్చుతూ, ఎవరూ మిగిలిపోకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె సూచించారు. "ప్రతి ఓటు విలువైనది. బలమైన ప్రజాస్వామ్యం కోసం ఖచ్చితమైన ఓటరు జాబితా అవసరం. ఇది మనందరి బాధ్యత" అని సర్పంచ్ యాదమ్మ గౌడ్ స్పష్టం చేశారు.

## పబ్లిక్ క్లబ్‌లో ఉచిత కంటి శిబిరం




**అమ్రాబాద్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అచ్చంపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో శ్రీ మహాలక్ష్మి మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి నిపుణుల వైద్యుల ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు కూడా చేయనున్నట్లు తెలిపారు. పట్టణం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని విద్య, వైద్య రంగాల్లో ఆదర్శంగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ సభ్యులు, నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మొటిమలు తగ్గాలంటే కొన్ని ఆహార పదార్థాలు ఎట్టిపరిస్థితుల్లో తినకూడదట, అవేమిటంటే?



మొటిమల సమస్య వల్ల చాలామంది ఇబ్బంది పడుతుంటారు. ముఖ్యంగా యువత ఎదుర్కొనే సమస్యల్లో ప్రధానమైనది మొటిమల సమస్య. మొటిమలు తగ్గించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. రకరకాల ప్రొడక్ట్స్ ఉపయోగిస్తూ ఉంటారు. అదే సమయంలో మనం తీసుకునే కొన్ని ఆహార పదార్థాలు మొటిమలు రావడానికి కారణం అవుతాయని, వాటిని ట్రిగ్గర్ చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మొటిమల తగ్గాలంటే ఏయే ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలో ఈ స్టోరీలో వివరంగా తెలుసుకుందాం..

కాంతివంతమైన, స్వచ్ఛమైన, స్పాట్‌లెస్ ముఖం కావాలని అందరూ కోరుకుంటారు. అయితే.. అందమైన, గ్లోయింగ్ చర్మం కోసం చాలా కేర్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్నిసార్లు సరైన చర్మ సంరక్షణ పద్ధతులను పాటించినప్పటికీ మొటిమలు, మచ్చలు, సౌందర్య సమస్యలు వేధిస్తూ ఉంటాయి. ముఖ్యంగా మొటిమలు ఎంత కేర్ తీసుకున్నా తిరిగి వస్తూనే ఉంటాయి. మీకూ ఇలాంటి సమస్యే ఎదురవుతుంటే మీ స్కిన్‌కేర్ రొటీన్‌ను తప్పుబట్టడం మానేసి మొటిమలను ట్రిగ్గర్ చేసే కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం స్టార్ట్ చేయండి. ఈ విషయాన్ని చాలామంది నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. మనం తీసుకునే ఆహారం చర్మ ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతాయని ఇజు అధ్యయనం పేర్కొంది. మనం తీసుకునే ఆహార పదార్థాల్లో కొన్ని మొటిమల సమస్యను ట్రిగ్గర్ చేస్తాయి. మొటిమలు రావడానికి కారణం అయ్యే కొన్ని ఆహార పదార్థాల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం..

కొందరిలో పాల ఉత్పత్తులు మొటిమల సమస్యను ట్రిగ్గర్ చేస్తాయి. చీజ్, ఫుల్-ఫ్యాట్ పెరుగు, ఐస్‌క్రీమ్ వంటి డెయిరీ ఉత్పత్తుల కారణంగా మొటిమలు వచ్చే అవకాశం ఉంది. పాలలో ఉండే కొన్ని అమైనో యాసిడ్స్ లివర్‌ను ప్రేరేపించి 'అనే హార్మోన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఈ హార్మోన్ మొటిమల సమస్యతో ముడిపడి ఉంటుంది. లాక్టోస్ ఇన్‌టాలరెన్స్ ఉన్నవారిలో కూడా పాల ఉత్పత్తులు తీసుకున్న తర్వాత మొటిమలు, మెడపై దద్దుర్లు వచ్చే అవకాశం ఉంది. బ్రెడ్, వైట్ పాస్తా, మైదా నూడుల్స్, వైట్ బ్రెడ్ వంటి శుద్ధి చేసిన ధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలు మొటిమల సమస్యను ట్రిగ్గర్ చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. శుద్ధి చేసిన ఆహార పదార్థాల్లో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి రక్తంలోని చక్కెర స్థాయిలపై డైరెక్ట్ ఎఫెక్ట్ చూపిస్తాయి. ఇది ఇన్సులిన్ స్థాయిలో స్పైక్‌కు కారణం అవుతుంది. ఇన్సులిన్ స్థాయిలు పెరిగితే చర్మంలో నూనె ఉత్పత్తి పెరుగుతుంది. చర్మ రంధ్రాలు మూసుకుపోయేలా చేస్తుంది. దీంతో మొటిమల సమస్య తీవ్రమవుతుంది.
మీకు తరచుగా మీకు సలహా ఇచ్చే ఉంటారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరిన ఉస్తం శ్రీనివాస్



**పెద్దపల్లి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని టిఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘాల రాష్ట్ర జేఏసీ ప్రతినిధి, సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి, సామాజిక విశ్లేషకుడు, నేషనల్ అవార్డు గ్రహీత ఉస్తం శ్రీనివాస్ తెలంగాణ రక్షణ సేనలో చేరారు. రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ కండువా కప్పి ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బాధ్యుడు సలేంద్ర కొమురయ్య యాదవ్, బొంగోని శంకరయ్య గౌడ్, బొల్లా బత్తుల భూమయ్య, శ్రీనివాసరావు, బాలాజీ రావు, టిఆర్ఎస్ కార్యకర్తలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నాణ్యత పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**నందికొట్కూరు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నందికొట్కూరు పురపాలక సంఘం పరిధిలోని అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, భోజనం వడ్డించే విధానం, అందుతున్న సేవలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. తరువాత పురపాలక సంఘం పరిధిలోని కాలేజీ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై అధికారులకు సూచనలు చేస్తూ, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI - TELTEL/2023/87644

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి



కల్వకుర్తి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ మంగళవారం ఉప్పునుంతల, వంగూరు మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, భోజన నాణ్యత, తరగతి గదుల నిర్వహణ, బోధన విధానాలు, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఉప్పునుంతల మండలంలోని తాడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు టైలు, బెల్టుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు స్వయంగా పంపిణీ చేశారు. "క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలి" అని విద్యార్థులకు సూచించారు. తరువాత వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి, పోల్కంపల్లి పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. వారితో నేరుగా మాట్లాడి పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి నేర్చుకునే సామర్థ్యాన్ని అంచనా వేశారు. ఉపాధ్యాయులు వినూత్న పద్ధతులను అవలంబించి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలను విస్మరించకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు.


"ప్రభుత్వం విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. ఉపాధ్యాయులు కూడా అదే స్థాయిలో బాధ్యతతో పనిచేయాలి. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, మెరుగైన వాతావరణం కల్పించడం మనందరి బాధ్యత" అని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

# టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఆరెపల్లి రాహుల్ నియామకం




సుల్తానాబాద్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): సుల్తానాబాద్ పట్టణానికి చెందిన న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆరెపల్లి రాహుల్ టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ,ఏజీపీ అంజన్న, న్యాయవాదులు పడాల శ్రీరాములు, భూమయ్య, అంబాల నర్సయ్య, రవికిరణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు గ్రహీత సదానందం గౌడ్ సన్మానం



కల్వకుర్తి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): సామాజిక విద్యావేత్త అయిల్ సదానందం గౌడ్కు యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీచే చెన్నైలోని భారతీయ విద్యా భవన్‌లో గౌరవ డాక్టోరేట్ పురస్కారం లభించిన సందర్భంగా తెలంగాణ ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ మంగళవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, "నీతి, నిజాయితీ, అంకితభావంతో సదానందం గౌడ్ చేసిన కృషికి డాక్టరేట్ పురస్కారం రావడం మన తెలంగాణ ప్రాంతానికి గర్వకారణం" అని అన్నారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి తాలూకా తలకొండపల్లి మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన సదానందం గౌడ్ చిన్నతనం నుంచే ప్రభుత్వ హస్టల్లో చదువుకొని ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ, ఎంఫిల్, బిఎడ్, సెట్ ఫస్టు క్లాసులో పట్టాలు పొందారు. విద్యా రంగంలో 26 ఏళ్లుగా లెక్చరర్‌గా చేసిన సేవలు, పర్యావరణ పరిరక్షణకై చేసిన కృషి, సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు లభించిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానంలోకి ఎదగాలని ఆకాంక్షిస్తూ అద్దంకి దయాకర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, టిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణయ్య, జంగయ్య, గోపాల్, ఫిజిక్స్ అరుణ్ కుమార్, కరుణాకర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

కరీంనగర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): జాతీయ న్యాయ సేవా సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కోర్టుల్లో జూలై 18, 2026 శనివారం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కె. రాణి, జిల్లా న్యాయ సేవా సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో మేజిస్ట్రేట్ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసులు, జిల్లా కోర్టుల్లో ఉన్న క్రిమినల్ అప్పీల్ చెక్ బౌన్స్ కేసులు ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించబడతాయి. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ కేసులను పరిష్కరించుకోవాలని, రాజీకి సిద్ధమైన వారు సంబంధిత న్యాయవాదులను సంప్రదించాలని సూచించారు.

# ఉపాధ్యాయుల ప్రయోజనాలు తక్షణమే అందించాలని డిమాండ్



ఖానాపూర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులకు రావలసిన ప్రయోజనాలు తక్షణమే అందించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు భూమన్న యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాల కంటే వారికి న్యాయపరంగా రావలసిన ఆర్థిక ప్రయోజనాలు వెంటనే అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డిఏలు విడుదల చేయాలని, జూలై 2023 నుండి అమలు చేయాల్సిన పిఆర్‌సిని 51 శాతం సెంటిమెంట్‌తో ప్రకటించాలని అన్నారు. అలాగే టీఎస్ ఎల్ఐసి లోన్లు, జిపిఎఫ్ బకాయిలు చెల్లించాలని, విద్యాశాఖలో సర్వీస్ రూల్స్ రూపొందించి ప్రమోషన్ల ద్వారా అధికారులను భర్తీ చేయాలని సూచించారు. విద్యార్థులకు టైం, బెల్టు, షూలు వెంటనే సరఫరా చేయాలని, రిటైర్డ్ ఉపాధ్యాయులకు పెన్షన్‌తో పాటు బకాయిలు, గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూమన్న యాదవ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు సమకూర్చాలని కోరారు.

# బచ్పన్ పాఠశాలలో అక్రమాలపై వామపక్ష విద్యార్థి సంఘాల ఆందోళన



కల్వకుర్తి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కల్వకుర్తి పట్టణంలోని బచ్పన్ పాఠశాలలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ విక్రయిస్తున్నారనే ఆరోపణలతో వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు నాయకులు తనిఖీ నిర్వహించారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, "పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతోంది. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం" అని ఆరోపించారు. అయితే పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో స్పందించిందని తెలిపారు. తరువాత పాఠశాల యాజమాన్యం స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, పోలీసులు విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకుని కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ చర్యను విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించాయి. మండల విద్యాశాఖ అధికారికి సమాచారం అందించడంతో, మున్సిపల్ అధికారులు పాంశాలలోని బుక్స్ రూమ్‌ను సీజ్ చేశారు. దీంతో విద్యార్థి సంఘాలు చేసిన ఆరోపణలకు బలం చేకూరింది. విద్యార్థి సంఘాలు స్పష్టం చేస్తూ, "ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులు, తల్లిదండ్రులను దోపిడీ చేస్తే ప్రశ్నిస్తూనే ఉంటాం. ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేసే అరెస్టులను ఖండిస్తున్నాం" అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బచ్పన్ పాఠశాలలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కల్వకుర్తి పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, సంతోష్, పిడిఎస్యు కల్వకుర్తి అధ్యక్షుడు కార్తీక్, మోహన్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో చెత్త బుట్టల పంపిణీ



ఖానాపూర్, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాజుర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామస్తులకు తడి--పొడి చెత్త బుట్టలను సర్పంచ్ చాగంటి మల్లేష్, కార్యదర్శి రాణి పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి రెండు బుట్టలు అందజేసి, ట్రాక్టర్ వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని సూచించారు. గ్రామ పరిశుభ్రత కోసం ఈ చర్యలు చేపట్టామని సర్పంచ్ తెలిపారు .రోడ్డుపై చెత్త వేస్తే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జరిమానా విధిస్తామని పంచాయతీ కార్యదర్శి రాణి హెచ్చరించారు.

# విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ నాయకుల వినతి



కల్వకుర్తి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కల్వకుర్తి డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన సూచన మేరకు డిపో మేనేజర్ శాలినితో ఫోన్‌లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు డిపో మేనేజర్‌ను ప్రత్యక్షంగా కలసి లేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెర్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎం. అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, నాయకులు శ్రీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు



హుజురాబాద్--జమ్మికుంట, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు 25వ వార్డులో జరిగిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్య కమంలో బి.ఎల్.ఓలు, వార్డు అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. జమ్మికుంటలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ 9వ వార్డులో ఇంటింటి సర్ పరిశీలన నిర్వహించారు. ప్రజాస్వామ్య రక్షణకై ప్రతి అర్హుడు ఓటు హక్కు పొందాలని, 18 ఏళ్లు నిండిన యువత తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. నకిలీ ఓట్లను తొలగించి, చనిపోయిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించాలని, బి.ఎల్.ఓలు ఇంటింటికి వచ్చినప్పుడు ప్రజలు పూర్తి సమాచారం అందించాలని కోరారు. యువత, మహిళలు, కార్యకర్తలు బూత్ స్థాయిలో చైతన్యం తీసుకురావాలని, నిరక్షరాస్యులు, వృద్ధులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొనగంటి రవి, కౌన్సిలర్ విష్ణువర్ధన్, బి.ఎల్.ఏ పొనగంటి కుమార్, సీనియర్ నాయకులు కాంశెట్టి రమేష్, ఉడుగుల మల్లయ్య, యెబుషి ఓదెలు, నలగాష రాజకొమురయ్య, కోరే సదానందం తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు భరోసాగా జాబ్ డ్రైవ్

**- 13 మందికి ఇంటర్వ్యూలు.. ఉపాధి కల్పనే లక్ష్యమన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ డ్రైవ్--ఇంటర్వ్యూ కార్యక్రమం మంగళవారం తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ (ఝూఖ) సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని, యువత ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువతకు ఉపాధి కల్పించడం, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, సమాజాభివృద్ధికి తోడ్పడటమే ఐక్యత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అందుకే జాబ్ డ్రైవ్‌లను నిరంతరం నిర్వహిస్తూ నిరుద్యోగ యువతను పరిశ్రమలకు అనుసంధానం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ జాబ్ డ్రైవ్‌లో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 13 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీర, శ్రీనివాస్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



- సర్పంచ్ మహేందర్ గౌడ్
- సరికొండలో జల్ అర్పణ్ దివాస్ నిర్వహణ

**ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నీటిని పొదుపుగా వినియోగిస్తూ భవిష్యత్ తరాలకు నీటి వనరులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ సర్పంచ్ పాలకూర్ల (అద్దాల) మహేందర్ గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాలలో భాగంగా చేపట్టిన జల్ అర్పణ్ దివాస్ కార్యక్రమాన్ని మంగళవారం కడ్తాల్ మండలం సరికొండ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తాగునీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, నీటి సద్వినియోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. కార్యక్రమంలో గ్రిడ్ ఏఈ కేతన్, ఇంట్రా ఏఈ జయశ్రీ, గ్రామ సెక్రటరీ శివ ప్రశాంత్, ఉపసర్పంచ్ బలవంత్ రెడ్డి, వార్డు సభ్యులు బాలమణి నరసింహ, మంజుల శ్రీను, బౌరమ్మ, జంగమ్మ, మహేష్, గ్రామ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేజీ వీల్స్ ట్రాక్టర్లపై ఎస్సై హెచ్చరిక



**ఎలిగేడు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రోడ్లపై కేజీ వీల్స్ ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎలిగేడు మండల ఎస్సై మధుకర్ హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ, "కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన బీటీ రోడ్లు, సీసీ రోడ్లు కేజీ వీల్స్ ట్రాక్టర్ల వల్ల ధ్వంసం అవుతున్నాయి. ఇకపై రోడ్లపై ఎక్కడైనా ఇలాంటి ట్రాక్టర్లు కనిపిస్తే రూ. 5,000 నుండి రూ. 20,000 వరకు జరిమానా విధిస్తాం" అని స్పష్టం చేశారు. పదేపదే నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు.

## ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి



**ఎలిగేడు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తూ ఆయిల్ పామ్ పంట సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం. ఉమాపతి సూచించారు. మంగళవారం ధూళికట్ట గ్రామానికి చెందిన రైతు కాల్వ సతీష్ భూమిలో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏవో ఉమాపతి మాట్లాడుతూ, "ఎలిగేడు మండలంలో ఇప్పటివరకు 300 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోంది. తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే ఈ పంటను రైతులు విస్తృతంగా సాగు చేయాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవో మహేశ్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో యూనిఫాం పంపిణీ




**ఎలిగేడు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని ర్యాకల్దేవుపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫాంలను సర్పంచ్ మద్దెల రమాదేవి--సంపత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి, ఉచిత ప్రీ-స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అనిత, అంగన్వాడీ టీచర్ ఓదేశ్వరి, పంచాయతీ కార్యదర్శి అశోక్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్య ఉంటేనే పార్టీ మరింత బలోపేతం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- నూతన కాంగ్రెస్ మండల అధ్యక్షులు, డీసీసీ కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం



**ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసినప్పుడే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు, మాడ్గుల్, కడ్తాల్, తలకొండపల్లి మండలాల నూతన కాంగ్రెస్ అధ్య క్షులుగా ఎన్నికైన కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పోతుగంటి శంకర్, బట్టు కిషన్ రెడ్డి, కాసు శ్రీనివాస్ రెడ్డి, అవ్వారి శివలింగం లను తన నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో నూతన నాయకత్వం కీలక బాధ్యత వహించాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకులు, కార్యకర్తల సేవలను కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. అనంతరం ఆయా మండలాల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులను శాలువాలతో సత్కరించి, పార్టీ అభివృద్ధికి వారు అందించిన సేవలను కొనియాడారు. అలాగే జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యవర్గ సభ్యులుగా నియమితులైన రఘురాములు, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, వస్పుల మానయ్య, చేగురి వెంకటేష్‌లను ప్రత్యేకంగా అభినందించి, పార్టీ సంస్థాగత బలోపేతానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి, నాయకులు తెల్గమల్ల జగన్, అనంతరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ధనుంజయ, రమణారెడ్డి, డైరెక్టర్ తాళ్ల రవీందర్, ఎంగలి ప్రసాద్, అమర్ సింగ్, రవీందర్, అంజన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అబ్దుల్ అలీమ్, హరిలాల్, నారాయణ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ఎమ్మార్పీఎస్ కృషి

- కావలి శ్రీశైలం మాదిగ



**ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగల హక్కుల కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన ఉద్యమ సంస్థ అని ఎమ్మార్పీఎస్ ఆమనగల్లు మండల అధ్యక్షుడు కావలి శ్రీశైలం మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, సంస్థ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఆమనగల్లు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కావలి శ్రీశైలం మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ సామాజిక న్యాయం కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ఎస్సీ వర్గీకరణ సాధనలో కీలక పాత్ర పోషించిందన్నారు. వర్గీకరణ సాధించడం ఒక మైలురాయి మాత్రమేనని, దాని ఫలాలు పూర్తిస్థాయిలో అందాలంటే మాదిగ యువత విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఉన్నత చదువులు అభ్యసించాలని సూచించారు. విద్య, ఉపాధి, సామాజిక చైతన్యంతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ఉద్యమ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు పల్లేటి జగన్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు శ్రీరామ్ మాదిగ, సోషల్ మీడియా కన్వీనర్ జంతుక విజయకుమార్ మాదిగ, అధికార ప్రతినిధి మంద రాకేష్ మాదిగ, ముస్తజపల్లి గ్రామ అధ్యక్షుడు ఒగ్గు రాజు మాదిగ, జంతుక జానయ్య, మాజీ వార్డు సభ్యుడు సాయిలు, మాజీ కౌన్సిలర్లు సుందూర్ శేఖర్, లక్ష్మణ్, దుడ్డు కృష్ణ యాదవ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మల్లెపోగు మల్లేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లందం చిన్న జంగయ్యతో పాటు రాములు, విక్టర్, సురేష్, శివ, జీవన్, రమేష్, భాస్కర్, భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేసిన వారిని మరవం

- ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్
- శంకర్ కుటుంబానికి పరామర్శ.. అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సహాయం



**ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కాంగ్రెస్ పార్టీ కోసం జీవితాంతం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తల సేవలను పార్టీ ఎప్పటికీ మరవదని, వారి కుటుంబాలకు అన్ని వేళలా అండగా నిలుస్తుందని పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మృతిచెందిన కాంగ్రెస్ కార్యకర్త శంకర్ కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహాతో కలిసి ఆయన నివాసంలో పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ అంత్యక్రియల నిర్వ హణకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ కోసం శంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజా ప్రభుత్వంలో శంకర్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చా రు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎలాంటి అవసరం వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల త్యాగాలను ఎల్లప్పుడూ గౌరవిస్తుందని, వారి కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డేవిడ్, శివ, చెన్నకేశవులు, డిగ్రీ కృష్ణ, జూలపల్లి శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్
- ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి



**ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమో దయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మం డల కేంద్రంలో కల్వకుర్తి నియోజకవర్గ ౨ా×= ఇన్‌చార్జి రజని సాయి చంద్, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గంపా వెంకటేష్ గుప్తా, స్థానిక నాయ ుకులు, బీఎల్ఏలతో కలిసి ఆయన ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట ్లాడుతూ భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమం ఓటర్ల జాబితా ప్రక్షాళ ునకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, చిరునామా మారిన వారి వివరాలను సవరించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నందున ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. తమ ఇంటికి వచ్చే సిబ్బందికి సరైన సమాచారం అందించి, ఓటరు వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ప్రజా స్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రజనిసాయి చంద్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, పాండు నాయక్, సుదర్శన్ రెడ్డి, గంపా శ్రీనివాస్ గుప్తా, సిద్దిగారి వెంకటేష్, రాములు నాయక్, ఎర్రోళ్ల జంగయ్య, మాధారం మహేష్, గుడెపు మహేష్, సురేష్, బీఎల్ఏలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

RNI - TELTEL/2023/87644

# బీసీ విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించడమే లక్ష్యం

- గుర్రం కేశవులు
- నూతన బీసీ బాలుర హాస్టల్ నిర్మాణ పనుల పరిశీలన



**ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీసీ విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఆమనగల్లు పట్టణంలో నూతన బీసీ బాలుర హాస్టల్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఆమనగల్లు మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. మంగళవారం అరబిందో ఫార్మా కంపెనీ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.4 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న హాస్టల్ భవన పనులను డీసీసీ కార్యదర్శి వసుకుల మానయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జగన్, కాంగ్రెస్ నాయకుడు శ్రీను నాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గుర్రం కేశవులు మాట్లాడుతూ, శిథిలావస్థకు చేరిన పాత హాస్టల్ స్థానంలో ఆధునిక సౌకర్యాలతో నూతన భవనం నిర్మించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేసి విద్యార్థులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ హాస్టల్ పూర్తయితే గ్రామీణ ప్రాంతాలకు చెందిన బీసీ విద్యార్థులు మెరుగైన వసతి, విద్యా వాతావరణంలో చదువుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి వస్పుల మానయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జగన్, కాంగ్రెస్ నాయకుడు శ్రీను నాయక్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేదల కంటి వెలుగుకు సుంకిరెడ్డి భరోసా

- ఉచిత శుక్లాల శస్త్రచికిత్సలు ప్రారంభం.. నాలుగు రోజుల్లో 3,200 మందికి పైగా సేవలు



**ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి వైద్యానికి దూరం కాకూడదనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విశేష స్పందనతో కొనసాగుతోంది. నాలుగో రోజుకు చేరుకున్న శిబిరంలో మంగళవారం నుంచి ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలను ప్రారంభించారు. తొలి రోజే 29 మంది రోగులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శిబిరాన్ని సందర్శించి వైద్య బృందంతో సమీక్ష నిర్వహించారు. పేషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, ప్రముఖ శంకర నేత్రాలయ వైద్య నిపుణుల సేవలను కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా అందించడం ఎంతో సంతోషకరమన్నారు. పేద ప్రజలు ఖరీదైన కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉచితంగా వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. నాలుగు రోజుల వ్యవధిలో 3,200 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా, 1,820 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 1,178 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా, 112 మందిని శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. నాలుగో రోజు ఒక్కరోజే దాదాపు వెయ్యి మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా, 630 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 382 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. మరో 30 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఈ నెల 10వ తేదీ వరకు కంటి పరీక్షలు, 12వ తేదీ వరకు శుక్లాల శస్త్రచికిత్సలు కొనసాగనున్నట్లు తెలిపారు. శిబిరాన్ని సందర్శించిన పలువురు సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వీరేష్, మల్లేష్, దాస్ నాయక్, కళ్యాణ్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు బాల్‌రాజ్, నరేందర్ గౌడ్, శ్రీరాములు, మాజీ ఉపసర్పంచ్ హట్య నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు, యాదయ్య, విజయ్‌కుమార్, శ్రీపతి, శేఖర్, బాస్కర్, సాయి కిరణ్‌తో పాటు శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు.

# 50 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు



**ఆమనగల్లు, జూలై 7:** కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కడ్తాల్, ఆమనగల్, మాడ్గుల్, తలకొండపల్లి మండలాల సుమారు 50 మంది లబ్ధిదారులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఆయా మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేసి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందన్నారు. అత్యవసర వైద్య చికిత్సల సమయంలో పేదలకు ఆర్థిక భారం తగ్గించడంలో ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమయంలో అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కడ్తాల్, ఆమనగల్, మాడ్గుల్, తలకొండపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. మండల అధ్యక్షుడు పచ్చపాకుల శేఖర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం, దళిత--వెనుకబడిన వర్గాల హక్కుల కోసం మంద కృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేస్తున్నారని శేఖర్ పేర్కొన్నారు. ఆయన కేవలం రాజకీయాల కోసమే కాకుండా సమాజంలో వెనుకబడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలని, వికలాంగుల హక్కుల కోసం 'వికలాంగుల హక్కుల పోరాట సమితి' ద్వారా చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రజా క్షేత్రంలో నిరంతరం శ్రమిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచిన మంద కృష్ణ మాదిగ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిరుపేదలకు పండ్లు, అన్నదానం పంపిణీ చేసి, ఎస్సీ వర్గీకరణ పూర్తిస్థాయిలో అమలు జరిగే వరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంఆర్పీఎస్ మండల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మీ రక్షణ మా కర్తవ్యం టౌన్ సీఐ అశోక్ కుమార్




**నందికొట్కూరు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహిళల, బాలికల భద్రతను కాపాడటం పోలీసుల ప్రధాన కర్తవ్యం అని టౌన్ సీఐ అశోక్ కుమార్ విద్యార్థినులకు హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ సూచనలతో నందికొట్కూరు శ్రీనంది జూనియర్ కళాశాలలో మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ బద్దుల శ్రీకాంత్ సహకారంతో 120 మంది విద్యార్థినులు, ఉపాధ్యాయులు, శక్తి టీం పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతి మహిళ, బాలిక ధైర్యంగా ఉండాలి. కళాశాలకు వెళ్లే సమయంలో ఎవరైనా వేధింపులకు పాల్పడితే భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. మీ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం" అని హామీ ఇచ్చారు. పోక్సో చట్టం, బాల్యవివాహాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రహదారి భద్రత, హెల్మెట్ వినియోగంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ను ప్రతి విద్యార్థిని తమ మొబైల్‌లో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క క్లిక్‌తో సహాయం అందుతుందని వివరించారు. అలాగే శక్తి వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు మన్సూర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఆమనగల్లులో వైఎస్సార్ జయంతి వేడుకలు




**ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా నేడు (బుధవారం) ఉదయం 9:30 గంటలకు ఆమనగల్లు పట్టణంలో ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అవ్వారి శివలింగం సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం, ఆయన ప్రజాసంక్షేమ పాలనను స్మరించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పీసీసీ, డీసీసీ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీవీ మరియు పత్రికా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి, జూలై 7 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం నర్సంపల్లిలో పబ్బాతి ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన సత్కారం చేసి మూమెంటో అందజేశారు. ఆలయ నిర్మాణ అభివృద్ధి కోసం ప్రారంభంలోనే లక్ష రూపాయల విరాళాన్ని అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపల్లి పులిమామిడి శైలజ శ్రీశైలం, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రజల వద్దకే పాలన..


- 12వ వార్డులో ఈవినింగ్ వాక్ నిర్వహించిన చైర్మన్ పత్యనాయక్



**ఆమనగల్లు, జూలై 7 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ మంగళవారం మున్సిపాలిటీ 12వ వార్డులో ఈవినింగ్ వాక్ నిర్వహించారు. వార్డు వీధుల్లో పర్యటిస్తూ స్థానికులతో మాట్లాడిన ఆయన తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సూచించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని చైర్మన్ పత్యనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్, మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు, మున్సిపాలిటీ సిబ్బంది, నాయకులు కుమార్ గౌడ్, మహేష్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి ధనుష్? ..

## జెండా ఆవిష్కరించిన అభిమానులు!



తమిళనాడు రాజకీయాల్లో కోలీవుడ్ దళపతి విజయ్ సృష్టించిన సంచలన విజయం... ఇప్పుడు ద్రవిడ రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేసింది. రాజకీయాల్లోకి ప్రవేశించిన తొలిసారే ఏకంగా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి, విజయ్ సరికొత్త చరిత్ర సృష్టించారు. కమల్ హాసన్ వంటి మహామహులకే సాధ్యం కాని ఈ రాజకీయ అద్భుతాన్ని విజయ్ సాకారం చేయడంతో, ఇప్పుడు కోలీవుడ్‌లోని మరికొందరు స్టార్స్ అటువైపు అడుగులు వేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలోనే కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ కూడా త్వరలోనే రాజకీయ అరంగేట్రం చేయబోతున్నారనే ప్రచారం తమిళనాట జోరుగా సాగుతోంది. తాజాగా ధనుష్ అభిమాన సంఘం నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఒక అధికారిక జెండాను ఆవిష్కరించడం హాట్ టాపిక్‌గా మారింది. కేవలం జెండా రూపకల్పనకే పరిమితం కాకుండా, తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని అభిమాన సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. ఇది పక్కా పొలిటికల్ స్కెచ్‌తోనే జరుగుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి విజయ్ బాటలోనే ధనుష్ కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ సిద్ధం చేసుకుంటున్నారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల సమయానికి పూర్తి ప్రణాళికతో పక్కాగా బరిలోకి దిగుతారని కోలీవుడ్ వర్గాల్లో గట్టి చర్చ నడుస్తోంది. మరోవైపు, తన పొలిటికల్ ఎంట్రీపై సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో ఇంత పెద్ద ఎత్తున ఊహాగానాలు వస్తున్నప్పటికీ... హీరో ధనుష్ వైపు నుంచి గానీ, ఆయన పీఆర్ టీమ్ నుంచి గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడకపోవడం గమనార్హం.



# నా అండాలు దాచుకున్నా : నటి కృతి సనన్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక కీలకమైన, స్ఫూర్తిదాయకమైన విషయాన్ని వెల్లడించారు. కెరీర్‌లో 'మిమి', 'క్రూ', 'బరేలీ కి బర్ఫీ' వంటి విజయవంతమైన చిత్రాలతో దూసుకుపోతున్న ఆమె.. పెళ్లి, పిల్లల విషయంలో మహిళలు ఎదుర్కొనే సామాజిక, వయసు సంబంధిత ఒత్తిడిని అధిగమించేందుకు తాను కొన్ని సంవత్సరాల క్రితమే తన అండాలను ఫ్రీజ్ (జుస్త్రస్త్ర ఖీతీవవఓఱఅస్త్ర) చేయించుకున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా తన జీవితాన్ని తనకు నచ్చినట్లుగా, ఎలాంటి టైమ్‌లైన్ ఒత్తిడి లేకుండా జీవించే స్వేచ్ఛను పొందానని ఆమె పేర్కొన్నారు. ఇటీవల 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' వ్యవస్థాపకురాలు కరిష్మా మెహతాతో జరిగిన ఒక ఇంటర్వ్యూలో కృతి ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మహిళలు ఎదుర్కొనే 'బయోలాజికల్ క్లాక్' సమస్య గురించి హోస్ట్ ప్రశ్నించగా, కృతి స్పందిస్తూ.. "నిజాయతీగా చెప్పాలంటే, నేను నా అండాలను ఫ్రీజ్ చేయించుకున్నాను. పెళ్లి ఇప్పుడే చేసుకోవాలి, పిల్లల్ని ఇప్పుడే కనాలి అనే ఒత్తిడికి నేను లోనవ్వాలని అనుకోలేదు. వివాహం అయినా, పిల్లలైనా సరే.. మనసులోంచి రావాలి కానీ, ఎవరో చెప్పారని, వయసు అయిపోతోందని కాదు" అని ఆమె స్పష్టం చేశారు. ఈ సదుపాయం అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చని, కానీ తాను ఆ ఖర్చు భరించగలిగినందుకు అదృష్టవంతురాలినని ఆమె అన్నారు. ఈ ప్రక్రియను ఎప్పుడు పూర్తి చేశారనే విషయాన్ని కూడా కృతి వివరించారు. జాతీయ అవార్డు సాధించిపెట్టిన 'మిమి' సినిమా కోసం ఆమె 15 కిలోల బరువు పెరగాల్సి వచ్చింది. ఆ సమయంలోనే తాను ఎగ్ ఫ్రీజింగ్ చేయించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. "ఆ సినిమా కోసం బరువు పెరగడానికి నాకు రెండు నెలల సమయం దొరికింది. షూటింగ్ లేదు. అప్పుడే ఈ ప్రక్రియ గురించి ఒకరు నాకు సలహా ఇచ్చారు. ఇది మహిళలు తమకు తాము ఇచ్చుకునే ఉత్తమ బహుమతి అని చెప్పారు. పైగా 'మిమి' సినిమా సరోగసీ నేపథ్యంతో కూడుకున్నది కావడంతో, ఆ సమయంలో ఈ నిర్ణయం తీసుకోవడం సరైనదనిపించింది" అని కృతి గుర్తుచేసుకున్నారు.

# వేగం అందుకున్న వెంకీ-అనిల్ సినిమా..

## సెట్స్‌లోకి వెంకటేశ్

వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కలిసి నటిస్తున్న కొత్త సినిమా షూటింగ్ వేగం అందుకుంది. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కీలక షెడ్యూల్ ప్రారంభమైంది. దీంట్లో పాల్గొనేందుకు వెంకటేశ్ తాజాగా సెట్స్‌లో అడుగుపెట్టారు.

ప్రస్తుతం ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ ఎపిసోడ్లలో వెంకటేశ్‌తో పాటు నందమూరి కల్యాణ్‌రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి కూడా పాల్గొంటున్నారు. ఇటీవల కల్యాణ్‌రామ్ పుట్టినరోజును చిత్రబృందం సెట్స్‌లోనే జరుపుకొంది. అదే సందర్భంగా సినిమాలో ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసి, 2027 సంక్రాంతికి సినిమా విడుదల కానుందని ప్రకటించింది.

ఇటీవల ఈ సినిమా పేరుతో నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో నిర్మాతలు హెచ్చరిక జారీ చేశారు. అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా వచ్చే ప్రకటనలను మాత్రమే నమ్మాలని, వ్యక్తిగత వివరాలు లేదా డబ్బు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ ఇవ్వొద్దని స్పష్టం చేశారు.

కొద్ది రోజుల క్రితమే ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ చిత్రంలో కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.



వెంకటేశ్‌తో అనిల్ రావిపూడికి ఇది ఐదో సినిమా. ఇప్పటికే 'ఎఫ్2', 'ఎఫ్3', 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి విజయాల తర్వాత మరోసారి ఇద్దరూ చేతులు కలిపారు. కల్యాణ్‌రామ్‌తో అనిల్‌కు ఇది రెండో చిత్రం. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'పటాస్' మంచి విజయం సాధించింది.

ఈ చిత్రాన్ని అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునే కుటుంబ వినోద కథగా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. హాస్యం, భావోద్వేగాలు, వినోదానికి సమాన ప్రాధాన్యం ఉండేలా అనిల్ రావిపూడి తన శైలిలో సినిమాను తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.

# ముఖాలు మారినా పద్ధతులు మారలేదు

## : 'అమ్మ'కు రేవతి, పద్మప్రియ రాజీనామా!



మలయాళ సినీ తారల సంఘం 'అమ్మ'లో సంక్షోభం మరింత ముదిరింది. జస్టిస్ హేమా కమిటీ నివేదిక వెలువడిన తర్వాత చెలరేగిన వివాదాల నేపథ్యంలో అప్పటి అధ్యక్షుడు మోహన్‌లాల్, ఆయన కార్యవర్గం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో 'అమ్మ'కు తొలి మహిళా అధ్యక్షురాలిగా రికార్డు సృష్టిస్తూ నటి శ్వేతా మీనన్ బాధ్యతలు చేపట్టారు. అయితే, తాజాగా జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆమె కమిటీపై కూడా పలు ఆరోపణలు రావడంతో శ్వేతా మీనన్‌తో పాటు మొత్తం కార్యవర్గం మూకుమ్మడిగా రాజీనామా చేసింది. ఈ తీవ్ర అనిశ్చితి మధ్య, పరిశ్రమలోని సీనియర్ నటీమణులు రేవతి, పద్మప్రియ సైతం 'అమ్మ' ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం మలయాళ చిత్రసీమలో సంచలనంగా మారింది. పని ప్రదేశాల్లో మహిళల భద్రత, సమాన వేతనాల కోసం పోరాడుతున్న 'విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్' (ఔజజ) వ్యవస్థాపక సభ్యులుగా ఉన్న రేవతి, పద్మప్రియ ఈ నిర్ణయంపై ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సంస్థలో అధికారం చేతులు మారినప్పటికీ ప్రాధాన్యతలు మారలేదని, 'అమ్మ'లో ఇంకా పితృస్వామ్య ధోరణులు, అధికార రాజకీయాల ప్రభావం కొనసాగుతూనే ఉందని వారు ఆరోపించారు. తాము ఎన్నో దశాబ్దాలుగా ఈ రంగానికి సేవ చేశామని, భవిష్యత్తు మెరుగ్గా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. మలయాళ సినిమా ఎప్పటికీ తమదేనని, దాని కోసం పనిచేయడానికి ఎలాంటి సంస్థ సభ్యత్వాలు అవసరం లేదని వారు కుండబద్దలు కొట్టారు.

# హీరోల తప్పులను ఎత్తి చూపడం చాలా కష్టం



మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, హీరోయిన్ పార్వతి తిరువోతు జంటగా నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'ఐనోబడీ'. నిస్సాం బషీర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో పృథ్వీరాజ్ బ్యాంక్ ఉద్యోగి రాజీవన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా మలయాళంలో ఈ నెల 9న, తెలుగులో 10న థియేటర్లలో విడుదల కాబోతోంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా నటి పార్వతి మలయాళ చిత్ర పరిశ్రమలోని ప్రస్తుత పరిస్థితులపై, హీరోల చుట్టూ అలుముకున్న కల్చర్‌పై చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

గడిచిన ఎనిమిది, తొమ్మిదేళ్లలో మలయాళ సినీ పరిశ్రమలో కొన్ని మార్పులు వచ్చిన మాట వాస్తవమే అయినా... అవన్నీ మనస్ఫూర్తిగా వచ్చినవి కావని పార్వతి కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల నుంచి వచ్చిన విమర్శలు, మీడియా నిరంతరం చూపించిన శ్రద్ధ వల్లే ఇండస్ట్రీలో ఆ మార్పులు జరిగాయని ఆమె అభిప్రాయపడ్డారు. మలయాళ చిత్రసీమలో స్టార్ హీరోలను పూజించే సంస్కృతి అలాగే కొనసాగుతోందని, ఇక్కడి సూపర్‌స్టార్లను దేవుళ్లలా పూజించడం వల్లే వారి తప్పులను ఎత్తిచూపడం ఎవరికైనా చాలా కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు ఉండటం వల్లే ఇండస్ట్రీలో బాగా పలుకుబడి ఉన్న వ్యక్తులు, కొత్తగా వచ్చే వారిపై తమ అధికారాన్ని చాలా సులభంగా చెలాయిస్తున్నారని ఆమె మండిపడ్డారు. పలుకుబడి ఉన్నవారు కొత్తవారి టాలెంట్‌ను తొక్కేస్తూ, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సినిమా రంగంలో సానుకూల మార్పులు చాలా నెమ్మదిగా సాగుతుండటం తనకు ఎంతో నిరాశ కలిగిస్తోందని... అయినప్పటికీ ఇండస్ట్రీలో మహిళల హక్కుల కోసం, పని చేసేందుకు అనువైన మంచి వాతావరణం కోసం తమ మహిళా సంఘం చేస్తున్న పోరాటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ ఆపేది లేదని పార్వతి స్పష్టం చేశారు.

# యాక్షన్ మోడ్‌లోకి మెగాస్టార్..

## హైదరాబాద్‌లో 'మెగా158' భారీ ఫైట్ సీక్వెన్స్ షురూ

మెగాస్టార్ చిరంజీవి తన 158వ సినిమా కోసం యాక్షన్ మోడ్‌లోకి ప్రవేశించారు. దర్శకుడు బాబీ కొల్లితో ఆయన చేస్తున్న ఈ ప్రాజెక్టులో ఓ భారీ యాక్షన్ ఘట్టం చిత్రీకరణ మొదలైంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న రెండో షెడ్యూల్‌లో భాగంగా ప్రముఖ స్టంట్ మాస్టర్లు రామ్-లక్ష్మణ్ సారథ్యంలో ఈ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ఈ యాక్షన్ ఘట్టాలు ప్రేక్షకులకు వింటేజ్ చిరంజీవిని గుర్తుకు తెచ్చేలా ఉంటాయని చిత్ర యూనిట్ చెబుతోంది.



'మెగా158' (వర్కింగ్ టైటిల్) రెండో షెడ్యూల్ జూన్ 22న హైదరాబాద్‌లో ప్రారంభమైన సంగతి తెలిసిందే. దీనిపై నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ గతంలోనే ప్రకటన విడుదల చేసింది. "పొల్లాచ్చి అందాల నుంచి మరో భారీ ఘట్టంలోకి అడుగుపెట్టాం. మెగాస్టార్ ప్రతి షాట్‌ను ఓ ఉత్సవంగా మారుస్తున్నారు" అని పేర్కొంది. అంతకుముందు తమిళనాడులోని పొల్లాచ్చిలో తొలి షెడ్యూల్‌ను చిత్ర బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ఇతర ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.

'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల యువనటి అనస్వరా రాజన్‌ను చిత్ర బృందంలోకి అధికారికంగా స్వాగతించారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, 'జైలర్' ఫేమ్ విజయ్ కార్తీక్ కణ్ణన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. కొల్లా అవినాశ్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆంటోనీ రూబెన్ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గత ఏడాది చిరంజీవి పుట్టినరోజున ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ పాత్ర కోసం చిరంజీవి జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న వీడియోను పంచుకుని అభిమానులను ఉత్సాహపరిచారు. 'ది బ్లేడ్ దట్ సెట్ ది బ్లడీ బెంచ్‌మార్క్' అనే ట్యాగ్‌లైన్‌తో విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.